

చిలకలూరిపేట మండలం బొప్పూడి ప్రాంతంలో జాతీయ రహదారి నిర్మాణ పనులు

అలైన్‌మెంట్ అలాగే..

- 167ఏ హైవేలో నరసరావుపేట బైపాస్ భూసేకరణ వివాదాస్పదం
- నరసరావుపేట బైపాస్ మినహా రహదారి నిర్మాణానికి సమాయత్తం
- బాపట్ల జిల్లా పేజ్-1లో వేగవంతంగా రహదారి నిర్మాణ పనులు
- రూ.1,064.24 కోట్లు మంజూరు..
- రెండో దశ పనులకు టెండర్ ప్రక్రియ పూర్తి

● మార్చేందుకు అంగీకరించని అధికారులు
● మార్చాలని రైతులు పట్టు.. సీఎంకు వినతి

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

ఓడరేవు - పొందుగల 167ఏ జాతీయ రహదారి బైపాస్ అలైన్‌మెంట్ మార్చండి.. నరసరావుపేట మున్సిపల్ పరిధిలో రోడ్డు వేస్తున్నారు.. దీనివల్ల ఫలి తం ఉండదు.. అలైన్‌మెంట్ మార్చి పట్టణానికి దూరంగా వేయాలి.. అని రైతులు పట్టుబడుతున్నారు. అయితే కుదరదు.. పాత అలైన్‌మెంట్ ప్రకారమే రహదారి నిర్మా ణం జరుగుతుంది.. అని నేషనల్ హైవే అధికారులు తేల్చి చెప్త న్నారు. నరసరావుపేట బైపా స్ మినహా మిగతా ప్రాం తాల్లో భూసేకరణ ప్రక్రియ దాదాపు పూర్తి కావొచ్చింది. నరసరావుపేట బైపాస్ భూసేకరణ మొదటి నుంచి వివా దా స్పదంగా నే ఉంది. అలైన్‌మెంట్ మార్చా లని బాధిత రైతులు సర్వే రాళ్లను తొలగించడం.. భూముల్లో మార్కింగ్ చేయకుండా అడ్డుకుంటూ వస్తున్నారు. అలైన్‌మెంట్ మార్చాలని ఇటీవల ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడును కలిసి కోరారు. నేషనల్ హైవే అధికారులు మాత్రం అలైన్‌మెంట్ మార్చేందుకు ససేమిరా అని తేల్చిచెబుతున్నారు. నరసరావుపేట బైపాస్ నిర్మాణానికి 279.16 ఎకరాల భూమి అవసరం. సర్వే చేసి రైతులకు నోటీ సులు జారీ చేశారు. భూములు ఇచ్చేందుకు రైతులు అంగీకరించడంలేదు. నరసరావుపేట మండలం కేసానుపల్లిలో 85.39, జొన్నలగడ్డ 37.15, నరసరావుపేట 33.55, గుంటగార్లపాడు 39.85, రావిపాడు గ్రామ పరిధిలో 83.22 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉంది. ఈ గ్రామాల పరిధిలో భూసేకరణ వివాదాస్పదంగా మారడంతో రెండో దశలో మిగతా ప్రాంతంలో భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేసి పనులు చేపట్టేందుకు అధికారులు సిద్ధమ వుతున్నారు.

రహదారి నిర్మాణం ఇలా..

బాపట్ల జిల్లా ఓడరేవు నుంచి పల్నాడు జిల్లా నకరికల్లు అడ్డ రోడ్డు వరకు రెండు వరసల రహదారిని

(మిగతా 6వ పేజీలో)

వేగంగా పనులు

మొదటి దశలో నిర్మిస్తున్న రహదారికి చిల కలూరిపేట కొత్త బైపాస్‌లోపు భూసేకరణ పూర్తి చేశారు. నిర్మాణ పనులు వేగంగా జరు గుతున్నాయి. కొత్త బైపాస్ నుంచి అడ్డరోడ్డు వరకు నాలుగు వరుసల రహదారికి భూసేకరణ చేయాల్సి ఉంది. కా వూరు నుంచి కనపర్రు వరకు భూసేకరణకు రైతులు అంగీకరించారు. కావూ రులో 49.15, నాదెండ్ల మండలం గోవిందాపురంలో 43.76, గణపవరంలో 5.80, ఇర్లపాడు 14.66, కనపర్రులో 4.91 ఎకరాల భూ సేకరణ ప్రక్రియ కొలిక్కి వచ్చింది. రొంపిచర్ల మండలం మాచవరం పరిధిలో 11.28 ఎకరాలు, విప్పర్లలో 24.58, నకరికల్లు మండలం రూపెనగుంట్లలో 43.23, చల్లగుండ్లలో 66.80 ఎకరాల సేకరణకు రైతులు సహకరించినట్టు అధికారులు తెలిపారు. త్వరలోనే ఈ ప్రాంతంలో భూమిని కాంట్రాక్టర్లకు అప్పగించేందుకు ఎన్‌హెచ్ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.



ఏఎన్‌యూ, థాయిలాండ్ మధ్య ఎంవోయూ



వర్సిటీ వీసీ ఆచార్య గంగాధరరావుని కలిసిన థాయిలాండ్ యూనివర్సిటీ ప్రతినిధులు

పెదకాకాని, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, థాయిలాండ్‌లోని మేజో యూనివర్సిటీ మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందని బోటనీ, మైక్రోబయాలజీ విభాగాధిపతి ఆచార్య కె.మల్లికార్జున తెలిపారు. థాయిలాండ్‌లోని మేజో యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ రెన్యువబుల్ ఎనర్జీ విభాగం, ఏఎన్యూ మైక్రో బయాలజీ విభాగం పరస్పర సహకారాన్ని అందించుకుంటాయని పేర్కొన్నారు. అధ్యాపకుల మార్పిడి, బోధన, పరిశోధన, ఇతర పునరుత్పాదక శక్తి వనరుల సాంకేతిక వినిమయం, ఆసియా ఖండంలో ప్రజల మధ్య శాంతి కొరకు కలిసి పని చేయాలని ఈ అవగాహన ఒప్పందంలో నిర్ణయం తీసుకున్నట్లు మల్లికార్జున వివరించారు. ఈ సందర్భంగా మేజో యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ రమేష్ ప్రభు, ప్రొఫెసర్ యువ లే విశ్వవిద్యాలయంలోని వృక్ష జీవశాస్త్ర విభాగాన్ని సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. వీసీ ఆచార్య కె.గంగాధరరావు సమక్షంలో ఎంవోయూ పత్రాలను మార్చుకున్నారు. రెక్టార్ ఆచార్య కె.రత్న షీలామణి, రిజిస్ట్రార్, ఆచార్య జి.సింహాచలం, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కె.వీరయ్య, ఆచార్య అమృతవల్లి, డాక్టర్ మాధవి, ఆచార్య ఖాసిం, డాక్టర్ తిరుపతిరావు, డాక్టర్ కె.బాబు, డాక్టర్ కె.నాగరాజు, డాక్టర్ కె.విజయ్, డాక్టర్ మిథున్, డాక్టర్ బాలరాజు పాల్గొన్నారు.

నీటి తోడకంతో బయటకు కనిపిస్తున్న పునాదులు



నీరు తగ్గటంతో బయటకు కనిపిస్తున్న మూడో టవర్ పునాదులు

తుళ్లూరు, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): వాటర్ నుంచి గవర్నమెంట్ కాంప్లెక్స్ టవర్ల పునాదులు బయట పడుతున్నాయి. ఇప్పటికే ఒకటి, రెండు టవర్ల రాఫ్ట్ ఫౌండేషన్ నీటి నుంచి బయట పడిన సంగతి తెలిసిందే. భారీ మోటార్లతో నీటిని తోడేస్తున్నారు. నీటిని తొలగిస్తుండటంతో మరో మూడు టవర్ల పునాదులు బయట పడుతున్నాయి. నాలుగు రోజుల్లో నీరు మొత్తం పునాదుల నుంచి బయటకు వెళ్తుందని చెబుతున్నారు. ఈ నెల ఆఖరికి సీఆర్డీఏ ఈ టవర్ల నిర్మాణానికి టెండర్లు ఓపెన్ చేయనుంది. నీటిని తొలగించి వెంటనే ప్రభుత్వ కాంప్లెక్స్ టవర్ల నిర్మాణం పునఃప్రారంభం చేయనున్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో పునాదులు నీటిలో నాని ఉన్నా, నిర్మాణానికి ఢోకా లేదని ఐఐటీ మద్రాసు, ఐఐటీ హైదరాబాద్ సంస్థలు ధ్రువీకరించాయి. నీటి తొలగింపు పూర్తి అయిన తరువాత నిర్మాణాలు మొదలు పెట్టే ముందు మరోకసారి ఆ సంస్థలు పరిశీలించి నివేదికలు ఇవ్వనున్నాయి.

వైసీపీ ఇన్‌చార్జిలు ఎక్కడ?

- ఉమ్మడి గుంటూరు జిల్లాలో చెల్లాచెదురు
- ఇప్పటికే కనుమరుగైన పలువురు మాజీలు
- నాథుడులేని నావగా పొన్నూరు.. గుంటూరు పశ్చిమ
- మర్రి మౌనంతో చిలకలూరిపేటలో రజిని ఎదురీత
- సత్తెనపల్లిలో వైసీపీని వీడేందుకు 'చిట్టా' సిద్ధం
- నియోజకవర్గంలో అడుగుపెట్టలేని స్థితిలో పిన్నెల్లి

గుంటూరు, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి అప్పుడే ఎన్నికలు వస్తున్నట్లు భావించుకుని తిరిగి అధికారం ఖాయమనే ఊహల్లో విహరిస్తుండగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జిలు మాత్రం భవిష్యత్‌పై ఆశలు వదిలేసుకుని కాడి కింద పడేశారు. గత ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులు ఒక్క నియోజకవర్గంలో కూడా గెలుపొందని విషయం తెలిసిందే. ఈ పరిస్థితుల్లో కొన్ని నియోజకవర్గాలకు ఇన్‌చార్జిలే లేని దుస్థితిలో ఆ పార్టీ ఉంది. మరికొన్ని నియోజకవర్గాలకు ఇన్‌చార్జిలు ఉండీ లేనట్లుగా వ్యవహరిస్తున్నారు. అధికారం అండగా విర్రవీగిన మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే నియోజకవర్గం వదిలిపెట్టి పక్క రాష్ట్రంలో తలదాచుకోవాల్సిన హీనస్థితికి వెళ్ళారు. ఆ రోజు నుంచి ఈ రోజు వరకు ఆయన నియోజకవర్గంలో అడుగుపెట్టకపోవడంతో దిక్కుతోచని స్థితిలో అక్కడ వైసీపీ కేడర్ ఉంది. ఇక వైసీపీ హయాంలో వినుకొండ ఎమ్మెల్యేగా నోటికొచ్చినట్టు విపక్షీయులపైనే కాకుండా స్వపక్షీయులపై కూడా నోటికొచ్చినట్టు మాట్లాడుతూ బూతుల బ్రహ్మయ్యగా పేరొందిన బొల్లా బ్రహ్మనాయుడు ప్రస్తుతం నోరుమెదపకుండా ఉంటూ అసలు ఆ నియోజకవర్గానికి ఆయనేనా ఇన్‌చార్జి అనే అనుమానాలు కలగ చేస్తున్నారు. ఇక వైసీపీలో మంత్రిగా ఓ వెలుగు వెలిగిన విడదల రజిని తిరిగి చిలకలూరిపేటలో తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు భయం భయంగా అడుగుపెట్టారు. అయితే ఆమెకు ఇన్‌చార్జి పదవిని తిరిగి ఇవ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ పార్టీని వీడే ఉద్దేశంతో మౌనంగా ఉండటంతో ఆమె అక్కడ ఎదురీత ఈదాల్సి వస్తున్నది. రేపల్లె నియోజకవర్గంలో వైసీపీ పరిస్థితి దయనీయంగా ఉంది. ఆ నియోజకవర్గంలో కొంత పట్టున్న మాజీ ఎంపీ మోపిదేవి వెంకటరమణ ఆ పార్టీని వీడి టీడీపీలో చేరటంతో దాదాపు వైసీపీ కేడర్ అంతా ఆయన వెంటే వెళ్లిపోయింది. ఇక గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన ఈవూరు గణేష్ పూర్తిగా కాడి కిందపడేసి వైద్య వృత్తికే తిరిగి అంకితమైపోయారు. అలాగే తెనాలి ఇన్‌చార్జిగా మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ఉన్నా ఆయన ఇంటికే పరిమితమైపోయారు. ఎస్సీ నియోజకవర్గాలైన తాడికొండ, ప్రత్తిపాడు, వేమూరు నియోజకవర్గాల పరిస్థితి కూడా దయనీయంగానే ఉంది. తాడికొండ నుంచి పోటీ చేసి ఓడిన మాజీ మంత్రి మేకతోటి సుచరిత ఆ పార్టీకి గుడ్‌బై చెప్పి ఏకంగా రాజకీయాల నుంచే తప్పుకున్న విషయం తెలిసిందే. ప్రత్యామ్నాయం ఎవరూ దొరక్క గుంటూరు నగరం నుంచి డిప్యూటీ మేయర్ వనమా బాలవజ్రబాబును వలస తీసుకెళ్లారు. అయితే ఆయన ఒంటెద్దు పోకడల మూలంగా అప్పుడే స్థానిక కేడర్‌లో వ్యతిరేకత మొదలైంది. ప్రత్తిపాడు నుంచి పోటీ చేసి ఓడిన వలస నేత బలసాని కిరణ్‌కుమార్ తిరిగి బెజవాడకు వెళ్లిపోయారు. వేమూరు ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు కొంత మేరకు నియోజకవర్గానికి అందుబాటులో ఉన్నా మాజీ మంత్రి మేరుగ నాగార్జునతో ఉన్న విభేదాల మూలంగా అక్కడి పార్టీ పరిస్థితి అస్తవ్యస్తంగా ఉంది. ఇక గుంటూరు పశ్చిమ, పొన్నూరు నియోజకవర్గాలకు ఇన్‌చార్జి లేని పరిస్థితి. గుంటూరు పశ్చిమ నుంచి గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిన మాజీ మంత్రి రజిని చిలకలూరిపేటకు వెళ్లడంతో ఇక్కడ ఎవరినీ నియమించలేదు. టీడీపీకి కంచుకోటగా ఉన్న ఈ నియోజకవర్గ ఇన్‌చార్జి బాధ్యతలు తీసుకునేందుకు ఎవరూ సాహసించే పరిస్థితి కూడా లేదు. గత ఎన్నికల్లో గుంటూరు వైసీపీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన పొన్నూరు మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య ఏకంగా పార్టీయే ఫిరాయించటంతో పార్లమెంటు నియోజకవర్గానికి కూడా ఇన్‌చార్జి లేని పరిస్థితి నెలకొన్నది. పొన్నూరు నుంచి పోటీ చేసి పరాజయంపాలైన అంబటి మురళీకృష్ణ గ్రీన్ గ్రేస్ అపార్ట్‌మెంట్ వివాదంలో చిక్కుకుని తిరిగి పొన్నూరులో అడుగుపెట్టలేని స్థితిలో ఉన్నారు. సత్తెనపల్లి ఇన్‌చార్జిగా కొద్ది రోజులుగా డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవరెడ్డిని నియమించారు. అయితే ఆయన నియామకాన్ని వ్యతిరేకిస్తున్న గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చిట్టా విజయభాస్కర్‌రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ఏమాత్రం ప్రజాబలం లేని వ్యక్తులకు బాధ్యతలు అప్పగించటం ఏంటంటూ అలక వహించిన ఆయన వైసీపీని వీడేందుకు సిద్ధంగా ఉన్నారు. గుంటూరు తూర్పు ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్న షేక్ నూరిఫాతిమా కూడా అస్త్ర సన్యాసం చేశారు. గురజాల ఇన్‌చార్జి కాసు మహేష్‌రెడ్డి పార్టీ కార్యక్రమాలకు పూర్తిగా దూరంగా ఉంటున్నారు. నరసరావుపేట ఇన్‌చార్జి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చురుగ్గా వ్యవహరించడం లేదు. మంగళగిరి నియోజకవర్గం నుంచి పోటీ చేసి యువనేత నారా లోకేశ్ చేతిలో ఘోర ఓటమిని చవిచూసిన మురుగుడు లావణ్య ఆ షాక్ నుంచి ఇంకా కోలుకోలేదు. పెదకూరపాడు ఇన్‌చార్జి నంబూరు శంకరరావు పార్టీ శ్రేణులకు దూరంగా ఉంటూ వ్యాపారంలో మునిగిపోయారు.

రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

- ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు
- టీడీపీలో చేరిన నలుగురు కౌన్సిలర్లు



పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ, మాజీ ఎమ్మెల్యే మక్కెన

వినుకొండ, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా పని చేయాలనీ, అందుకే అందరిని కలుపుకొని ముందుకు వెళ్తున్నామని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో వైసీపీకి చెందిన నలుగురు కౌన్సిలర్లు నూతనంగా జీవీ ఆంజనేయులు సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వైసీపీని వీడి టీడీపీలో చేరిన 11వ వార్డు కౌన్సిలర్ క్లిస్టం నీలిమ, 20వ వార్డు కౌన్సిలర్ నంది అంజలి, 21వ వార్డు కౌన్సిలర్ గర్రె శ్రీనివాసరావు, 4వ వార్డు కౌన్సిలర్ ఇందుమతికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వినుకొండ మున్సిపాల్టీ పరిధిలో మొత్తం 32 కౌన్సిలర్లు ఉండగా వైసీపీ నుంచి గెలుపొందిన 28 కౌన్సిలర్లకుగానూ గత ఎన్నికల సమయంలో గంధం కృష్ణవేణి, మార్కెట్ నన్నేసా టీడీపీలో చేరగా, నూతనంగా మరో నలుగురు చేరడం అభినందనీయం అన్నారు. వైసీపీ హయాంలో వార్డులో అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడడంతో అభివృద్ధే లక్ష్యంగా వారు వైసీపీని వీడి టీడీపీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. అభివృద్ధికి సహకరించే వారందరికీ అండగా ఉంటామని చెప్పారు. గత ఎన్నికల్లో కనివిని ఎరుగని రీతిలో 30 వేల ఆధిక్యంతో గెలిపించారనీ, వినుకొండ పట్టణంలో మరింత ఆదరించారని వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటామన్నారు. భావితరాలు గుర్తుపెట్టుకునేలా అభివృద్ధి చేస్తామని తెలిపారు. త్వరలో రామలింగేశ్వర స్వామి ఆలయం, ఘాట్ రోడ్డు నిర్మాణాలు పూర్తి చేస్తాం అన్నారు. ఇంటింటికీ మంచినీరు అందిస్తామని చెప్పారు. శాశ్వత మంచినీటి పథకంతోపాటు స్టేడియం, షాదిఖానా, పార్కు, టీటీడీ కల్యాణ మండపం పూర్తి చేస్తామని చెప్పారు. అనంతరం టీడీపీలో చేరిన కౌన్సిలర్లు క్లిస్టం నీలిమ, నంది అంజలి, గర్రె శ్రీనివాసరావు, ఇందుమతితోపాటు నంది కొండలు, క్లిస్టం బ్రహ్మయ్య, గర్రె నరసింహరావు, పులిపాటి రామారావు, 2వ సచివాలయం మహిళా కన్వీనర్ లక్ష్మీ సామ్రాజ్యం, వైసీపీ బూత్ కన్వీనర్ గోళ్ళ రాజును పార్టీలోకి ఆహ్వానించి అభినందించారు.

నేడు మంత్రి లోకేశ్ జన్మదిన వేడుకలు

- ఉదయం ప్రీమియర్ లీగ్ ఫైనల్ మ్యాచ్
- సాయంత్రం లైవ్ మ్యూజికల్ షో
- మెగా రక్తదాన శిబిరం, అన్నదానాలు

మంగళగిరి సిటీ, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి, మంగళగిరి శాసనసభ్యుడు నారా లోకేశ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం పలు కార్యక్రమాలు జరుగనున్నాయి. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఉదయం 8:30 గంటలకు గౌతమబుద్ధ రోడ్డు వెంబడి మయూరీ టెక్ పార్కు ఎదురుగా మెగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్సీ పంచుమర్తి అనూరాధ ప్రారంభిస్తారు. 9:30 గంటలకు నవులూరు స్టేడియంలో ప్రీమియర్ లీగ్ ఫైనల్ మ్యాచ్‌ను ఎంపీ సానా సతీశ్ ప్రారంభిస్తారు. 11:30 గంటలకు విజేతలకు బహుమతులను ప్రదానం చేయనున్నారు. సాయంత్రం 6 గంటల నుంచి మంగళగిరి బైపాస్ మయూరి టెక్ పార్కు ఎదురుగా ఉన్న మైదానంలో పెద్ద ఎత్తున లైవ్ మ్యూజిక్ షో జరుగనుంది. షేక్ రియాజ్ ఆధ్వర్యంలో చినకాకాని సైన్ ఆశ్రమంలో అన్నదానం, గౌరీ శంకర్ ఆధ్వర్యంలో గాలిగోపురం వద్ద అల్పాహారం, జొన్నాదుల బాలకృష్ణ ఆధ్వర్యంలో నృసింహాలయంలో ప్రత్యేక పూజలు, టీడీపీ పట్టణ, రూరల్ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెస్సెస్ భవన్‌లో కేక్ కటింగ్, ఎల్‌ఎస్ గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నేత్ర వైద్య శిబిరం, ఆటోనగర్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్, జొన్నాదుల బాలకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ, సోలార్ డాట్ ఇన్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు వెయ్యి థర్మల్ వాటర్ బాటిళ్ల పంపిణీ, జగ్గారపు రాము ఆధ్వర్యంలో పాతమంగళగిరి పాఠశాలకు ఆర్వో ప్లాంటు బహూకరణ, జొన్నాదుల బాలకృష్ణ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ, కొత్తపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అన్నదానం, తోపుడు బండ్లు, ట్రైసైకిల్స్ పంపిణీ, షేక్ సుభాని, రాయపూడి కిరణ్, కంభం సాయి, గోసాల రాఘవ ఆధ్వర్యంలో వేర్వేరుగా అన్నదాన కార్యక్రమాలు జరుగనున్నాయి. నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్, ఎల్లో సింగం ఆధ్వర్యంలో ఆత్మకూరులోని పీజీఎం చిల్డ్రన్ హోంలో బాలలకు అన్నదానం చేయనున్నారు.

అలైన్‌మెంట్ అలాగే...

(5వ పేజీ తరువాయి)

నాలుగు వరసలుగా విస్తరిస్తున్నారు. రెండు ప్యాకేజీలు రూ.1,064 కోట్లతో రహదారి నిర్మాణాన్ని చేపట్టారు. జాతీయ రహదారుల సంస్థ(ఎన్‌హెచ్) పనులు నిర్వహిస్తోంది. ఓడరేవు బీచ్ నుంచి రహదారి నిర్మాణం ప్రారంభమవుతోంది. 45 మీటర్ల వెడల్పున భూమిని సేకరిస్తారు. గత ఫిబ్రవరిలో మొదటి ప్యాకేజీలో పనులు ప్రారంభమయ్యాయి. ఓడరేవు, చీరాల, కారంచేడు, పర్చూరు, తిమ్మరాజుపాలెం, చిలకలూరిపేట, గంగన్నపాలెం, నరసరావుపేటలో బైపాస్‌లు నిర్మిస్తారు. 85 కిలోమీటర్ల రహదారి నిర్మాణంలో 46 కిలోమీటర్లు బైపాస్‌ల నిర్మాణం ఉంటుంది. ప్యాకేజీ ఒకటిలో ఓడరేవు నుంచి చిలకలూరిపేట వరకు 47 కిలోమీటర్లు.. ప్యాకేజ్ రెండులో చిలకలూరిపేట నుంచి అద్దరోడ్డు వరకు 38 కిలోమీటర్లు. కారంచేడు-పర్చూరు మధ్య ఉప్పుటూరు వద్ద ఒక టోల్ ప్లాజా, చిలకలూరిపేట మండలం కావూరు దగ్గర మరో టోల్ ప్లాజా ఏర్పాటు చేస్తారు. తొమ్మిది ఫ్లైఓవర్లు, రెండు ఆర్‌వోబీలు.. ఆరు మేజర్ బ్రిడ్జిలు, రెండు ఇంటర్ ఛేంజింగ్‌లు నిర్మిస్తారు. 167ఏ జాతీయ రహదారి చీరాల, చిలకలూరిపేట ప్రాంతాల్లో రెండు జాతీయ రహదారులను కలుపుతారు. వాకావారిపాలెం దగ్గర చీరాల కారంచేడుకు బైపాస్ 14.3 కిలోమీటర్ల పొడవున నిర్మిస్తారు. పర్చూరు-గుంటూరు రోడ్డు క్రాసింగ్ దగ్గర మరో ఫ్లైఓవర్ నిర్మిస్తారు. చిలకలూరిపేట రోడ్డులో కలుస్తుంది. చిలకలూరిపేటకు మరో బైపాస్ వస్తోంది. పసుమర్రు దగ్గరలో దీనిని నిర్మిస్తారు. బొప్పూడి దగ్గర కొత్త బైపాస్‌లో కలుస్తుంది.

టెండర్ నిర్వహణలో జాప్యం..

ప్యాకేజ్ రెండులో రహదారి నిర్మాణానికి టెండర్లు నిర్వహించారు. రెండో ప్యాకేజీలో భూసేకరణ జాప్యం కారణంగా టెండర్ నిర్వహణలో జాప్యం జరిగింది. కొత్త బైపాస్ నుంచి ప్యాకేజ్ రెండు ప్రారంభమవుతుంది. పాత రహదారిని విస్తరిస్తారు. గంగన్నపాలెంలో బైపాస్ వస్తుంది.



చిలకలూరిపేట మండలం బొప్పూడి ప్రాంతంలో జాతీయ రహదారి నిర్మాణ పనులు

ఈశ్వర్ కళాశాల దగ్గర కుడి వైపునకు నరసరావుపేట బైపాస్ ప్రారంభమవుతుంది. 14.4 కిలోమీటర్ల బైపాస్ నిర్మిస్తారు. డిల్లీ పబ్లిక్ స్కూల్ పక్క నుంచి కుప్పగంజి వాగు మీదగా టిడ్కో ఇళ్ల సమీపంలో రైల్వే లైన్ క్రాస్ చేస్తారు. ఇక్కడ ఆర్‌వోబీని నిర్మిస్తారు. నరసరావుపేట-గుంటూరు రోడ్డు క్రాస్ చేస్తోంది. ఇక్కడ ఫ్లైఓవర్ నిర్మిస్తారు. ఇస్సపాలెం దగ్గర సత్తెనపల్లి రోడ్డు క్రాస్ చేస్తోంది. ఇక్కడ ఫ్లైఓవర్‌ను నిర్మిస్తారు. రావిపాడు తర్వాత ఉన్న రహదారిలో ఇది కలుస్తుంది. అక్కడ నుంచి ఉన్న రహదారిని విస్తరిస్తారు. అద్దరోడ్డు దగ్గర బైపాస్ నిర్మిస్తారు. ఈ గ్రామం వద్ద ఇంటర్ చేంజ్ నిర్మించి అద్దంకి-నార్కెట్‌పల్లి రహదారిలో కలుపుతారు.

హోరాహోరీగా భాష్యం ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు



విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న భాష్యం రామకృష్ణ

గుంటూరు (విద్య) జనవరి 22 (ఆంధ్రజ్యోతి): స్థానిక గోరంట్లలో భాష్యం ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు కొనసాగుతున్నాయి. బుధవారం జరిగిన పోటీలను సంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ పరిశీలించారు. క్రికెట్ పోటీలు మూడో రోజు హోరాహోరీగా సాగాయి. ఉదయం ప్రిలిమినరీ మ్యాచ్లో గుంటూరు గ్లాడియేటర్స్-1 జట్టు, హైదరాబాద్ హరికేన్స్-1 జట్టుతో తలపడగా గుంటూరు గ్లాడియెటర్స్-1 జట్టు విజయం సాధించింది. మధ్యాహ్నం క్వార్టర్స్ ఫైనల్స్ మ్యాచ్లో వెస్ట్ గోదావరి వారియర్స్‌తో గుంటూరు గార్డియెన్స్-2 జట్టు తలపడగా వెస్ట్ గోదావరి వారియర్స్ జట్టు విజయం సాధించింది. పోటీల్లో గెలుపొందిన జట్టుకు చైర్మన్ భాష్యం రామకృష్ణ ట్రోఫీలను అందజేశారు. కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల వైస్ చైర్మన్ భాష్యం హనుమంతరావు, భాష్యం విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ భాష్యం సాకేత్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు నుంచి గయాకు ప్రత్యేక రైలు

గుంటూరు, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): కుంభమేళాకు వెళ్లే యాత్రికుల సౌకర్యార్థం గుంటూరు నుంచి గయాకు ఒక ప్రత్యేక రైలును నడపనున్నట్లు డీఆర్‌ఎం ఎం.రామకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నంబరు 07719 గుంటూరు - గయా రైలు ఈ నెల 25న మధ్యాహ్నం 2.20కి బయలుదేరి వరంగల్ మీదుగా మరుసటి రోజు రాత్రి 8.30కి ప్రయాగ్‌రాజ్ చియోకి, సోమవారం ఉదయం 9 గంటలకు గయా చేరుకొంటుంది. మొత్తం 1939 కిలోమీటర్ల దూరం ఈ రైలు ప్రయాణిస్తుంది. తిరుగు ప్రయాణం నంబరు 07720 గయా - గుంటూరు ప్రత్యేక రైలు ఈ నెల 27వ తేదీన(సోమవారం) మధ్యాహ్నం 2.15కి బయలుదేరి రాత్రి 9.25కి ప్రయాగ్‌రాజ్ చియోకి, బుధవారం వేకువజామున 4 గంటలకు గుంటూరు చేరుకొంటుంది. ఈ ప్రత్యేక రైళ్లు స్లీపర్, ఏసీ, జనరల్ బోగీలతో ప్రయాణిస్తాయని డీఆర్‌ఎం తెలిపారు.

జేఈఈ మెయిన్స్ ప్రవేశ పరీక్ష ప్రారంభం



నల్లపాడులోని పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థుల కోలాహలం

గుంటూరు (విద్య), జనవరి 22 (ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయి సాంకేతిక విద్యాసంస్థలైన నిట్, ఐఐటీల్లో ప్రవేశం కోసం నిర్వహించే జేఈఈ మెయిన్స్ ప్రవేశ పరీక్ష బుధవారం ప్రారంభమైంది. ఉమ్మడి జిల్లాలో ఇందుకోసం మొత్తం ఏడు కేంద్రాలు ఏర్పాటు చేశారు. గుంటూరు జిల్లాకు సంబంధించి నల్లపాడు, యూనివర్సల్ ఇంజనీరింగ్ కాలేజి, పేరేచర్ల, ప్రియదర్శిని ఇంజనీరింగ్ కాలేజి, పుల్లడిగుంట, పల్నాడులో నరసరావుపేట ఇంజనీరింగ్ కాలేజి, ఏఎం రెడ్డి ఇంజనీరింగ్ కాలేజీల్లో కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఆయా పరీక్షా కేంద్రాల్లో కంప్యూటర్ ఆధారిత పరీక్షలు నిర్వహించారు. ప్రవేశ పరీక్ష ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, సాయంత్రం 3 గంటల నుంచి 6 గంటల వరకు రెండు విడతల్లో నిర్వహించారు. ఆయా కేంద్రాలకు విద్యార్థులు భారీ సంఖ్యలో చేరుకున్నారు. నిర్దేశించిన సమయం కంటే ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను కేంద్రాల్లోకి అనుమతించమని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ముందుగానే స్పష్టం చేయడంతో విద్యార్థులు దాదాపు గంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. కేంద్రాల వద్ద పోలీసులు భద్రత ఏర్పాటు చేశారు. విద్యార్థులను తనిఖీ చేసిన అనంతరం కేంద్రాల్లోకి అనుమతించారు. తొలిరోజు పరీక్ష ప్రశాంతంగా ముగిసింది.

రూ. 476 కోట్లు లక్ష్యంగా మార్కెట్ సెస్ వసూలు

- 9 జిల్లాల పరిధిలోని 90 యార్డులలో ఎరువుల విక్రయ కేంద్రాలు
- మార్కెటింగ్ శాఖ ఆర్జేడీ శ్రీనివాసరావు



వేమూరు, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): విజయవాడ రీజియన్ పరిధిలోని 9 జిల్లాల్లో ఉన్న 90 వ్యవసాయ మార్కెట్ యార్డుల ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.476 కోట్లు మార్కెట్ సెస్ వసూలు చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని, డిసెంబరు నాటికి రూ.270 కోట్లు వసూలు చేశామని, మిగిలిన రూ. 206 కోట్లును మూడు నెలల్లోగా వసూలు చేస్తామని మార్కెటింగ్ శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం ఆయన వేమూరులోని వ్యవసాయ మార్కెట్ యార్డుకు విచ్చేసి విలేకర్లతో మాట్లాడారు. ఏలూరు, వెస్ట్ గోదావరి, ఈస్ట్ గోదావరి, ఎన్టీఆర్ జిల్లా, పల్నాడు, కృష్ణ, గుంటూరు, బాపట్ల ప్రకాశం, నెల్లూరు జిల్లాల పరిధిలో ఉన్న 90 యార్డులలో రైతుల సౌకర్యార్థం రసాయన ఎరువుల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మార్కెట్ కన్నా తక్కువ ధరకు ఎరువులు విక్రయించనున్నట్లు చెప్పారు. డీసీఎంఎస్‌లు ద్వారా విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. యార్డుల అభివృద్ధికి ప్రభుత్వ ఆదేశాల మేరకు అంచనాలతో కూడిన ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ఎరువులతో పాటుగా విత్తనాల కొనుగోలు కేంద్రాలను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. జొన్న, మొక్కజొన్న, పసుపు కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామన్నారు. రైతుబంధు పథకం ద్వారా మార్కెట్ యార్డు గోదాములలో నిల్వ చేసిన ధాన్యానికి సరుకు విలువలో 75 శాతం గరిష్టంగా రూ. 2 లక్షల వరకు వడ్డీ లేని రుణాన్ని అందజేస్తాం అన్నారు. ఒకసారి పొందిన రైతు బంధు పథకం కార్డును ఐదు సంవత్సరాల వరకు వినియోగించుకోవచ్చన్నారు. సరుకుకు బీమా సౌకర్యం ఉంటుందన్నారు. నామమాత్రపు అద్దె కింద బస్తాకు నెలకు రూపాయి చొప్పున, అలాగే ఇన్సూరెన్స్ చార్జీల కింద బస్తాకు నెలకు ఒక రూపాయి చొప్పున మాత్రమే వసూలు చేస్తారని వివరించారు. సౌకర్యాలను రైతులు వినియోగించుకోవాలని కోరారు. సమావేశంలో యార్డు కార్యదర్శి అంజిబాబు పాల్గొన్నారు.

సాగర్ ప్రాజెక్ట్ నీటి సమాచారం

విజయపురిసౌత్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నీటి మట్టం బుధవారం నాటికి 558.10 అడుగులు ఉంది. ఇది 227.97 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 9567 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 7353 క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 25,402 క్యూసెక్కులు, ఎస్‌ఎల్‌బీసీ ద్వారా 2400, ఎల్‌ఎల్‌సీ ద్వారా 280 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 45,002 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.10 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	145,154,165
చికెన్ విత్ స్కిన్	280.00
చికెన్ స్కిన్ లెస్	290.00

87,523 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు బుధవారం 90,138 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 87,523 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి వినుకొండ ఆంజనేయులు తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 59,487 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	7200	15000
నెంబరు. 5	10000	10500
273	9500	13500
341	8500	15000
4884	9000	14000
సూపర్ 10	--	--
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	7500	15500
బ్యాడిగి	8000	13000
దేవనూరు డీలక్స్	8000	13500
తెల్లకాయలు	4000	10000

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
ఏసీ కామన్ వెరైటీ		
334	7200	14000
నెంబరు.5	10000	10000
273	--	--
341	8000	13500
4884	--	--
సూపర్ 10	--	--
ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	8000	15000
బ్యాడిగి	8000	12000
దేవనూరు డీలక్స్	10000	11000
తెల్లకాయలు	4000	8500

25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు నివేదిక పంపించాం

● జిల్లా సివిల్ సప్లైస్ మేనేజర్ ఈజీబీ విలియమ్స్

బాపట్ల, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో పరిస్థితుల దృష్ట్యా ఇంకా 25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వానికి నివేదికను పంపించినట్లు జిల్లా సివిల్ సప్లైస్ మేనేజర్ ఈబీ విలియమ్స్ తెలిపారు. జిల్లాకు ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి 52 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. అందుకుగాను ఈరోజు వరకు 50,744 మెట్రిక్ టన్నుల ధాన్యంను 8025 మంది రైతులు నుంచి సేకరించటం జరిగిందన్నారు. సేకరించిన ధాన్యానికి ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం 24 గంటలలో రైతుల ఖాతాలలోకి డబ్బులు జమ చేయటం జరిగిందన్నారు. జిల్లాలో పరిస్థితుల దృష్ట్యా అదనంగా అనుమతులివ్వాలని ప్రభుత్వానికి నివేదికను పంపించామని, అనుమతులు రాగానే మిగతా రైతుల దగ్గర నుంచి ధాన్యం సేకరణ చేయటం జరుగుతుందని విలియమ్స్ తెలిపారు.

అసంఘటిత రంగ కార్మికులందరికీ ఉచిత ప్రమాద బీమా

భట్టిప్రోలు, కొల్లూరు, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : అసంఘటిత రంగ కార్మికులందరికి ఉచిత ప్రమాద బీమా కల్పిస్తున్నట్లు ఎంపీడీవోలు ఎస్.వెంకటరమణ, కొత్తపల్లి నరసింహారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ-శ్రమ పోర్టల్ ద్వారా ప్రమాద బీమా ఉచిత సభ్యత్వం నమోదు చేయించుకోవాలన్నారు. 16-60 సంవత్సరాల లోపు వయసు ఉన్న వారంతా అర్హులేనని చెప్పారు. విద్యార్థులు తమ పేర్లు నమోదు చేసుకోవచ్చని చెప్పారు. గ్రామ సచివాలయం లేదా ఈ-శ్రమ యాప్ ద్వారా పేర్లు నమోదు చేసుకోవచ్చన్నారు. ఆధార్, బ్యాంకు ఖాతా, ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నెంబరు అవసరమన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన, పూర్తి అంగవైకల్యం ఏర్పడినా రూ.2 లక్షలు ఆర్థిక సహాయం, పాక్షిక అంగవైకల్యం ఏర్పడితే రూ.లక్ష సహాయం కేంద్ర ప్రభుత్వం అందజేస్తుందన్నారు.

అప్‌డేట్ చేయని ఉపాధ్యాయులపై క్రమశిక్షణ చర్యలు : డీఈవో

బాపట్ల, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : జిల్లా పరిధిలోని ఉపాధ్యాయులు టీచర్స్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ అప్‌డేట్ చేసుకోవాల్సి ఉందని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.పురుషోత్తం తెలిపారు. అయితే ఈరోజు వరకు కూడా అప్‌డేట్ చేయని ఉపాధ్యాయులపై క్రమశిక్షణా చర్యలు తీసుకొనుటకు ఉపేక్షించేదిలేదన్నారు.

కలెక్టర్‌కు పదోన్నతి పొందిన డీటీల కృతజ్ఞతలు

బాపట్ల, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : డిప్యూటీ తహసీల్దార్లుగా పని చేస్తూ తహసీల్దార్లుగా పదోన్నతి పొందిన బాపట్ల డీటీ షేక్ సలీమా, రేపల్లె డీటీ శ్రీనివాసరావు, కలెక్టర్ సీసీ నాగరాజులు బుధవారం కలెక్టర్ జె.వెంకటమురళిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. కేటాయించిన ప్రాంతంలో అంకితభావంతో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తామన్నారు.



కలెక్టర్‌కి పుష్పగుచ్ఛం అందజేస్తున్న పదోన్నతి పొందిన డీటీలు శ్రీనివాసరావు, నాగరాజు, షేక్ సలీమా


పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

పిట్టలవానిపాలెం, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : పశు ఆరోగ్య శిబిరాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని పిట్టలవానిపాలెం మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎం.కిరణ్ అన్నారు. మండలంలోని జీఎన్‌పాలెం గ్రామపంచాయతీలోని పశువైద్య కేంద్రంలో బుధవారం పశువైద్యాధికారి ఎం.కిరణ్ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య కేంద్రాన్ని పార్టీ నాయకులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. జీఎన్‌పాలెం గ్రామపంచాయతీ టీడీపీ అధ్యక్షుడు పమిడి వెంకటరామయ్య, టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు గోకరాజు శ్రీధర్ వర్మ, జీఎన్‌పాలెం గ్రామ సర్పంచ్ దబ్బుకూటి మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ బల్లలకు రంగులు

పిట్టలవానిపాలెం, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చందోలు గ్రామపంచాయతీలో ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక టీడీపీ మండల అధ్యక్షుడు, చందోలు గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్‌మహమ్మద్ సుల్తానా అప్జల్ సిమెంట్ బల్లలకు రంగులను వేయించి పాదచారుల సౌకర్యార్థం ముస్తాబు చేశారు. చందోలు గ్రామ ప్రజలు, పాదచారులు పలువురు టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

రెండు రోజుల్లో రీసర్వే పూర్తి చేయాలి



రీసర్వేకు పనులు పరిశీలించి సూచనలు చేస్తున్న తహసీల్దార్ వెంకటేశ్వర్లు

కొల్లూరు, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : రెండు రోజుల్లో రీసర్వే పూర్తి చేయాలని తహసీల్దార్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని గురివిందపల్లిలో రీసర్వే పైలెట్ ప్రాజెక్టు పనులను ఆయన పరిశీలించారు. ఆయన సర్వేయర్లకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన గడువు లోగా రీసర్వే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. 286 మంది రైతులకు సంబంధించి 317.36 ఎకరాల భూమిని 24వ తేదీ నాటికి పూర్తి చేయాలని చెప్పారు. ఆయన వెంట మండల సర్వేయర్ హర్షవర్ధన్ పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి

● జగన్ పాలనలో రైతుల్ని దగా చేశారు

● ఎమ్మెల్యే ఆనందబాబు



వేమూరు మార్కెట్ యార్డులో రసాయన ఎరువుల విక్రయం కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరు, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాత ప్రభుత్వమని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో నియోజకవర్గంలోని రైతులకు సౌకర్యార్థంగా జీడీసీఎంఎస్ ఆధ్వర్యంలో రసాయన ఎరువుల విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆనందబాబు బుధవారం ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు జీడీసీఎంఎస్ మేనేజర్ హరగోపాల్ అధ్యక్షత వహించారు. సభలో ఆనందబాబు మాట్లాడుతూ యూరియా, డిఏపి 1026 ఎరువులను ఎమ్మార్పీ కన్నా తక్కువ ధరకు రైతులకు అందించడం జరుగుతుందన్నారు. మార్కెట్‌లో అంతగా అందుబాటులో లేని తరుణంలో వ్యాపారులు అధిక ధరకు ఎరువులను అమ్మడంతో పాటు పురుగు మందులను కొనుగోలు చేస్తేనే ఎరువులు ఇస్తామని వేధిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. రైతులకు సహకరించాలన్న ఉద్దేశ్యంతో వేమూరులో విక్రయ కేంద్రంతో పాటు భట్టిప్రోలు యార్డులో కూడా కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 2014-19 మధ్య కాలంలో టీడీపీ హయాంలో ఎక్కడా జరగని విధంగా ఈ ప్రాంత రైతుల కోసం తెనాలి యార్డులో మిళితమై ఉన్న వేమూరు యార్డును విభజించడం జరిగిందన్నారు. జగన్ రైతులను పూర్తిగా దగా చేశారని విమర్శించారు. అదే తరుణంలో వేమూరు యార్డును వైసీపీ నేతలు తమ స్వప్రయోజనాల కోసం వాడుకున్నారని, ఇసుక, ధాన్యం కొనుగోలు కేంద్రాలుగా ప్రచారం చేసి పార్టీ నాయకులు బ్రోకర్లుగా వ్యవహరించి రైతులను దోచుకున్నారన్నారు. చివరకు యార్డు గోడలను కూడా వారి సౌకర్యం కోసం తొలగించారన్నారు. నియోజకవర్గంలోని 18 సహకార సంఘాల సొసైటీలలో దోపిడీ జరిగిందని, త్వరలో నియమితం కానున్న పాలకవర్గం ద్వారా పూర్తిస్థాయిలో విచారణ జరిపించి దోపిడికి పాల్పడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

మార్కెటింగ్ శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, వేమూరు యార్డుకు గతంలో రెండు కోట్ల వార్షిక ఆదాయం ఉండేదని, అది నేడు రూ.5 కోట్లకు పెరిగిందన్నారు. మార్క్‌ఫెడ్ డీఎం కరుణ మాట్లాడుతూ ఫేజ్-1లో వేమూరు యార్డులో 12 వేల మెట్రిక్ టన్నుల ఎరువులను సిద్ధం చేశామన్నారు. బాపట్ల పార్లమెంటరీ స్థాయి అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయబాబు, జనసేన పార్టీ సమన్వయకర్త ఉసా రాజేష్, టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ హనీఫ్, టీడీపీ సీనియర్ నాయకుడు గొట్టిపాటి భాను గంగాధర్, జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి అమ్మిశెట్టి కిషోర్‌బాబు, నియోజకవర్గ తెలుగు రైతు విభాగం అధికార ప్రతినిధి బండారు సూరిబాబు, మండల వ్యవసాయ శాఖ అధికారి సునీత, వ్యవసాయ మార్కెట్ యార్డు కార్యదర్శి అంజిబాబు, ఐదు మండలాల పరిధిలోని రైతులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

వలసలు నివారించి ఉపాధి కల్పించాలి

● మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్



జేసీ ప్రఖర్‌జైన్‌కు వినతిపత్రం అందజేస్తున్న జల్లి విల్సన్ తదితరులు

బాపట్ల, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : వలసలు నివారించి నివాస ప్రాంతంలో ఉపాధి కల్పించాలని మాజీ ఎమ్మెల్సీ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు జల్లి విల్సన్ కోరారు. ఈ విషయమై బుధవారం ఆయన సీపీఐ నాయకులతో కలిసి జాయింట్ కలెక్టర్ ప్రఖర్‌జైన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయ పనులు ముగిసిన నేపథ్యంలో ఉపాధి లేక కూలీలు వలసలు వెళుతున్నారన్నారు. మహాత్మాగాంధీ జాతీయగ్రామీణ ఉపాధిహామీ పథకంలో ప్రతి ఒక్కరికి 200 రోజుల పని దినాలు కల్పించి రోజుకు రూ.700 కూలీ రేటు చెల్లించాలన్నారు. ప్రభుత్వాలు మారిన కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించటంలో ఘోరంగా విఫలమవుతున్నాయన్నారు. జిల్లాలోని అద్దంకి, బాపట్ల, పర్చూరు నియోజకవర్గాలలో అధికంగా వ్యవసాయ కూలీలు వలసలు వెళుతున్నట్లు తెలిపారు. వలసలు నివారించేందుకు ఏర్పాటు చేసిన ఉపాధి హామీ పథకం కూలీలకు పనులు కల్పించకుండా నిధులు పూర్తిగా పక్కదారి పడుతున్నాయన్నారు. అనంతరం డ్వామా పీడీ విజయలక్ష్మికి కూడా వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జేబీ శ్రీధర్ పాల్గొన్నారు.

కమ్ముకున్న మంచు

● మధ్యాహ్నం 12 గంటల సమయంలో కూడా వీడని వైనం



తెనాలి-కొల్లూరు రహదారిపై ఉదయం 11 గంటల వరకు కమ్ముకున్న మంచు

వేమూరు, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : చలికాలం కావడంతో రుతు ప్రభావాన్ని బట్టి రోజు రోజుకు మంచు పెరుగుతోంది. బుధవారం ఉదయం ప్రధాన రహదారులు మంచుతో పూర్తిగా కప్పి ఉండటంతో వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. లైట్లు వేసుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. మధ్యాహ్నం 12 గంటల వరకు రహదారులే కాకుండా పంట పొలాల్లో కూడా మంచు కప్పి ఉంది. ద్విచక్ర వాహనాలపై వెళ్లేవారు కూడా ఇబ్బందులకు గురయ్యారు.

కర్లపాలెంలో...



కర్లపాలెం రహదారిపై కమ్మేసిన మంచు

కర్లపాలెం, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : కర్లపాలెం మండలాన్ని మంచు దుప్పటి పరుచుకుంది. బుధవారం ఉదయం 4.30 నుంచి 5 గంటలకు ప్రారంభమైన మంచు క్రమేపి దట్టంగా పెరిగి రహదారుల ఎదురు ఏమి కనిపించకుండా మంచు దట్టంగా అలుముకొని వాహనరాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగించింది. మండలంలో చలి తీవ్రత పెరగటంతో సాయంత్రం 6 గంటలకే చలిగాలులు ప్రారంభమై ఉదయం 10 గంటల వరకు మంచు కురుస్తూ బాగా చలివేయటంతో వృద్ధులు, చిన్నపిల్లలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. ఇళ్ళ నుంచి బయటకు రావాలంటే చలికి ప్రజానీకం భయపడుతున్నారు.

భాషోద్యమ పితామహుడు గిడుగు

● సాహితిభారతి అధ్యక్షుడు రావూరి నరసింహవర్మ



గిడుగు రామమూర్తి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రావూరి నరసింహవర్మ, ఆదంషఫి తదితరులు

బాపట్ల జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : వ్యవహారిక భాష (వాడుకభాష)ను ప్రవేశపెట్టటానికి గిడుగు రామమూర్తి అహర్నిశలు కృషి చేశారని, వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు రామమూర్తి అని సాహితిభారతి అధ్యక్షుడు రావూరి నరసింహవర్మ బుధవారం అన్నారు. వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు రామమూర్తి 85వ వర్ధంతి కార్యక్రమంలో సాహితిభారతి కోశాధికారి ఆదంషఫి, ఉపాధ్యక్షులు ఎం.మాల్యాద్రిరావు, డాక్టర్ శ్రీనివాస్‌లు సంయుక్తంగా మాట్లాడుతూ ఆనాడు గ్రంథాలు అన్ని గ్రాంధిక భాషలో ఉండటం కారణంగా విషయ పరిజ్ఞానం పెంపొందించుకునేందుకు చాలా కష్టంగా ఉండేదని, గిడుగురామమూర్తి కృషి వల్ల వాడుక భాషను ప్రవేశపెట్టటంతో గ్రంథాలు, పుస్తకాలను ప్రతి ఒక్కరూ సునాయసంగా చదివి జ్ఞానార్జన చేయగలుగుతున్నారన్నారు. అనంతరం రచయితలు కామరాజు కాళిదాసు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, కస్తూరి శ్రీనివాసరావు ఎం.జాకబ్ తదితరులు గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

మహిళలకు చీరలు పంపిణీ



మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న బండ్రెడ్డి రజనీ

బాపట్ల, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : అయోధ్య రామజన్మభూమిలో నిర్మించిన దేవాలయంలో బాల రాముని విగ్రహ ప్రతిష్ఠ జరిగి ఏడాది అయిన సందర్భంగా విశ్వహిందు పరిషత్ సభ్యురాలు బండ్రెడ్డి రజనీ ఆధ్వర్యంలో బుధవారం వివిధ దేవాలయాలలో పూజలు నిర్వహించి ప్రసాద వితరణ గావించారు. సాయంత్రం హిందువుల ఇళ్ళల్లో దీపాలు వెలిగించారు. పాతబస్టాండ్‌లోని శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో స్వామివారికి పూజలు నిర్వహించి పూజలలో పాల్గొన్న మహిళలకు బండ్రెడ్డి రజనీ చీర, జాకెట్‌లు పంపిణీ చేశారు. అనంతరం ప్రసాద వితరణ గావించారు. కార్యక్రమంలో నాగేశ్వరి, సాయిలీల తదితరులు పాల్గొన్నారు.

మద్యం అక్రమంగా అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

● 38 ఫుల్‌బాటిల్స్ స్వాధీనం



వివరాలను వెల్లడిస్తున్న ఒంగోలు ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ రామారావు

రేపల్లె, జనవరి 22(ఆంధ్రజ్యోతి) : డిఫెన్స్ మద్యం అమ్ముతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేశామని ఒంగోలు ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ రామారావు తెలిపారు. బుధవారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ పట్టణానికి చెందిన కుమార్ డిఫెన్స్ మద్యం అమ్మకాలు జరుపుతున్నట్లు సమాచారం రావటంతో ప్రత్యేక నిఘా వేసి అతన్ని అదుపులోకి 38 మద్యం సీసాలు స్వాధీనం చేసుకోవటం జరిగిందన్నారు. దీనిపై కేసు నమోదు చేసి నిందితుడిని కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ నరహరి, ఎక్సైజ్ ఎస్ఐ జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్న పంటను పరిశీలించిన ఏవో



మొక్కజొన్న పంట పరిశీలిస్తున్న ఏవో లక్ష్మీప్రసన్న, రైతులు

వెల్లటూరు (భట్టిప్రోలు), (కొల్లూరు), జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : రెండు గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి లక్ష్మీప్రసన్న నిర్వహించారు. మండల పరిధిలోని వెల్లటూరు, పెదలంక గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న మొక్కజొన్న పంటలను ఏవో పరిశీలించారు. మొక్కజొన్న పంటలో కాండం తొలుచు పురుగు ఆశించినట్లు గుర్తించారు. నివారణకు ఎకరాకు కార్బొఫ్యూరాన్-3 గుళికలు 4 కిలోల చొప్పున మొవ్వ సుడుల్లో వేసుకోవాలని సూచించారు. పొటాష్ వాడకం ప్రయోజనాలను వివరించారు. రైతులందరూ నెలాఖరులోగా రబీ పంటకు సంబంధించిన ఈ-క్రాప్, ఈకేవైసీ నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ-పంట, ఈ-క్రాప్ నమోదు చేసుకోవడం వల్ల ప్రభుత్వం ద్వారా సమకూరే ప్రయోజనాల గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఉద్యాన సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

చంపాడు, బూతుమల్లి గ్రామాల్లో...

చంపాడు (వేమూరు), జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చంపాడు, బూతుమల్లి గ్రామాల్లో బుధవారం మండల వ్యవసాయ శాఖ అధికారి సునీత అధ్యక్షతన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వ్యవసాయ శాఖ సిబ్బంది జొన్న, మొక్కజొన్న పైర్లను సందర్శించారు. అనంతరం గ్రామాల్లో ఏర్పాటు చేసిన రైతు సమావేశాల్లో బాపట్ల రైతు శిక్షణ కేంద్రం ఏడీఏ అక్బర్ హుస్సేన్ మాట్లాడుతూ జొన్న, మొక్కజొన్న సాగులో యాజమాన్య పద్ధతులు, ఎరువుల వాడకం గురించి వివరించారు. కత్తెర పురుగు నివారణకు యమామెక్టిన్ బెంజోయేట్ మందు ఎకరాకు 100 గ్రాములు చొప్పున ఎండుతెగులు నివారణకు హెక్సకనాజోల్ 500 గ్రాములు ఎకరానికి పిచికారీ చేయాలని సూచించారు. ఏవో సునీత జొన్న, మొక్కజొన్నలో కలుపు నివారణ గురించి వివరించారు. కార్యక్రమంలో వీఏఎలు, రైతులు పాల్గొన్నారు.

ఆరేపల్లి, తూర్పుపాలెంలో..

ఆరేపల్లి (చెరుకుపల్లి), జనవరి 22(ఆంధ్రజ్యోతి) : పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం ఆరేపల్లి, తూర్పుపాలెం గ్రామాల్లో నిర్వహించారు. ఎంఏవో ఎం.మహేష్‌బాబు మాట్లాడుతూ అపరాలలో వచ్చే పల్లాకు తెగులు, బూడిద తెగులు నివారణ చర్యలు సూచించారు. వేరుశనగలో కలుపు యాజమాన్య చర్యల గురించి వివరించారు. ఈనెలఖరులోపు అందరూ రబీపంట నమోదు, ఈకేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని రైతులకు సూచించారు. ఏఈవోలు, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

ఆదమరిస్తే అంతే

● ప్రమాదకరంగా పూండ్ల-గోపాపురం రహదారి మలుపు



పూండ్ల-గోపాపురం గ్రామాల మధ్య ప్రమాదకరంగా మారిన వంతెన మలుపు

బాపట్లరూరల్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : బాపట్ల మండలం పరిధిలోని పూండ్ల గ్రామ శివారులో పూండ్ల నుంచి గోపాపురం వెళ్ళటానికి ఉన్న రహదారి మలుపు ప్రమాదకరంగా మారింది. ఆ గ్రామ శివారులో ఉన్న అప్పికట్ల ఛానల్‌పై ఉన్న వంతెన పక్కన ఆర్‌అండ్ బి రోడ్డు కోతకు గురైంది. దీనికితోడు మలుపు ఉండటంతో వాహనదారులు ఏమాత్రం ఆదమరిచిన ప్రమాదం జరిగే అవకాశం ఉన్నది. గోపాపురం గ్రామానికి వెళ్ళాలంటే ఆప్రాంత ప్రజలు ఈ మలుపు మీదగానే వెళ్ళాల్సి ఉన్నది. మలుపు వద్ద కనీసం విద్యుత్ దీపాలు కూడా లేకపోవటంతో రాత్రి సమయంలో భయంగా ప్రయాణం సాగించాల్సిన పరిస్థితి ఉన్నదని పూండ్ల, గోపాపురం గ్రామాల ప్రజలు వాపోతున్నారు. దీనికితోడు ఈఛానల్ వంతెనకు ఓ వైపు సైడ్ వాల్స్ పూర్తిగా విరిగిపోయాయి. ప్రమాదవశాత్తు ఏదైన వాహనం కోతకు గురైన ప్రాంతంలో పడితే ఛానల్ కూడా దెబ్బతీనే అవకాశం ఉందని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. వ్యవసాయ పనులు చివరి దశకు రావటం, పండించిన పంట తరలించేందుకు ట్రాక్టర్ వాహనాల రాకపోకలు ఎక్కువగా జరుగుతాయని సంబంధితాధికారులు స్పందించి ప్రమాదపు అంచులలో ఉన్న ఈ వంతెనలకు మరమ్మతులు చేయించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



వంతెనకు సైడ్‌వాల్స్ విరిగిన చిత్రం

ప్రగతిని చాటిచెప్పేలా జాతీయపండుగ జరపాలి : జేసీ



సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ ప్రఖర్‌జైన్

బాపట్ల, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : ప్రగతిని చాటిచెప్పేలా జాతీయ పండుగను అధికారులు ఘనంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ప్రఖర్‌జైన్ తెలిపారు. గణతంత్ర దినోత్సవం నిర్వహణపై జిల్లా అధికారులతో బుధవారం కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. 18 స్టాల్స్ ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కనీసం 12 శకటాలు ఏర్పాటు చేయాలన్నారు. గణతంత్ర దినోత్సవం నిర్వహించే పోలీసు కవాతు మైదానాన్ని సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను అలరించేలా ఉండాలన్నారు. బారికేడ్‌ల ఏర్పాటుతో ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వేడుకలకు హాజరైన ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. వరద విపత్తు సమయంలో కష్టపడి పని చేసిన అధికారులు, ఉద్యోగులకు అవార్డుల ప్రదానం జరుగుతుందన్నారు. ఇందుకోసం అన్నిశాఖలలో ఉద్యోగులను గుర్తించి వారి పేర్లను 23వ తేదీ సాయంత్రంలోగా కలెక్టరేట్‌కు పంపించాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్‌గౌడ్, ఆర్డీవో పి.గ్లోరియా, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం



ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిస్తున్న నాళం నరేష్, బీజేపీ నాయకులు

బాపట్ల, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ పట్టణ యువమోర్చా ఆధ్వర్యంలో శ్రీపోలేరమ్మగుడి వద్ద బుధవారం ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం యువమోర్చా అధ్యక్షుడు నాళం నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి సుమారు వివిధ పథకాలకు 3 లక్షల కోట్ల రూపాయల పైచిలుకు సహకారం అందించి విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ నిర్వాహణ కోసం 11 వేల కోట్ల రూపాయలు ప్రకటించారని తెలిపారు. రైతులకు పెట్టుబడి సాయం రూ.6 వేల నుంచి రూ.10 వేలకు పెంచారని అన్నారు. ఈ కార్యక్రమంలో మామిడి రమేష్, బొమ్మిశెట్టి ప్రసాద్, ఇమ్మడిశెట్టి రాము, బాబునాగేంద్ర, బుల్లిరెడ్డి శ్రీహరి, జొన్నకూటి శ్రీనివాస్, మోహన్, ముప్పల శ్రీనివాసరావు, యలవల దుర్గాప్రసాద్, కామిశెట్టి సాయిబాబు, ఆలపాటి బాలాజీ, నరాలశెట్టి శ్రీనివాస్, గోపి తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై ఖైదీలకు అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి టి.లీలావతి

రేపల్లె, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయాల కారణంగా ఖైదీలుగా మారిన మీరు సత్ప్రవర్తనతో నడుచుకుని కుటుంబాలకు అండగా నిలవాలని గుంటూరు లీగల్ సర్వీస్ అథారిటీ సీనియర్ సివిల్ జడ్జి టి.లీలావతి అన్నారు. స్థానిక సబ్‌జైల్‌ను బుధవారం ఆమె సందర్శించి ఖైదీల సౌకర్యాలు, ఆహార సదుపాయాలు, మెడికల్ సదుపాయలు, లీగల్ ఎయిడెడ్ సౌకర్యాలు, వారి కేసులను వాటి వివరాలను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా న్యాయవ్యవస్థపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో న్యాయవాది కె.శ్రీవాణి, జీ.కుమార్ బాబు, జైలుసూపరింటెండెంట్ ఎం.వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

పశు వైద్య సేవలను వినియోగించుకోవాలి

● పశు సంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ జనార్ధనరావు



పశువులకు మందులు పంపిణీ చేస్తున్న డాక్టర్ జనార్ధనరావు

వేమూరు, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ద్వారా పశువుల వైద్య సేవలను మరింతగా విస్తరింపజేయాలని ఆ సేవలను పశుపోషకులైన రైతులు వినియోగించుకోవాలని పశు సంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ జనార్ధనరావు కోరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రారంభించిన ఉచిత పశు వైద్య శిబిరాలను బుధవారం నియోజకవర్గంలోని వేమూరు, చదలవాడ, ఈపూరు, సుగ్గునలంక, వలివేరు, పెదగాదెలవర్రు, పెదపూడి, పాంచాళవరం, భట్టిప్రోలు, పెదలంక గ్రామాల్లో నిర్వహించారు. జనార్ధనరావు మాట్లాడుతూ గోకులం పథకంతో పాటు బీమా సౌకర్యాలను తెలిపారు. అన్ని వయసుల పశువులకు నట్టల నివారణ మందును పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే పశువుల పోషణ కోసం గడ్డి పెంపకం పథకాన్ని కూడా అమలు చేయడం జరుగుతుందన్నారు. 10 గ్రామాల్లో నిర్వహించిన వైద్య శిబిరాలలో 327 మంది రైతులకు చెందిన 500 పశువులను పరీక్షించడం జరిగిందన్నారు. 1816 గేదెలు, ఆవులు, గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందును వేశారు. 888 పశువులకు వ్యాక్సిన్ వేశామన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ, వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

చేనేత కార్మికుల ధర్నాను జయప్రదం చేయాలి



చేనేత కార్మికుల ధర్నా కరపత్రాలను పంపిణీ చేస్తున్న సంఘ నాయకులు

భట్టిప్రోలు, (కొల్లూరు), జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : చేనేత కార్మికులు ఈ నెల 24వ తేదీన తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ చేనేత సంఘ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. భట్టిప్రోలులో బుధవారం ఇంటింటికి తిరుగుతూ ధర్నాకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. సంఘ జిల్లా కార్యదర్శి మురుగుడు సత్యనారాయణ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం చేనేత కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు నేత నేస్తున్న కార్మికులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సహకార సంఘాలకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయడంతో పాటు జీఎస్‌టి ఎత్తివేసేందుకు ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ఆయా డిమాండ్ల సాధన కోసం శుక్రవారం చీరాలలోని చేనేత జౌళి శాఖ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నాలో కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు దీపాల సత్యనారాయణ, బట్టు నాగమల్లేశ్వరరావు, ఎ.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు యూనిఫామ్ అందజేత



యూనిఫామ్‌లను అందజేస్తున్న కమిషనర్ జి.రఘునాథరెడ్డి

బాపట్ల, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : బాపట్ల పురపాలక సంఘంలో పారిశుధ్య కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న కార్మికులకు మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సేవలు ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ కరుణ, డి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


ఇసుకపల్లిలోని బేతపూడిరోడ్డులో మహా ప్రస్థానం


26వార్డులోని మౌంట్‌ఫోర్టురోడ్డులో నిర్మించిన మహా ప్రస్థానం ముఖద్వారం

సమాజసేవలో..

విశ్రాంత ఉపాధ్యాయుడు

దాతల సహకారంతో రెండు శ్మశానాల అభివృద్ధి

రేపల్లెలో సుందరవనాలుగా తీర్చిదిద్దిన సుబ్రహ్మణ్యం

రేపల్లె, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగ కాలంలో అలసిపోయి.. విరమణ అనంతరం విశ్రాంతి తీసుకోవాలని అందరూ భావిస్తారు. అయితే ఆయన ఉద్యోగ విరమణ అనంతరం సమాజసేవలో తరిస్తున్నారు. ఆ సేవ కూడా శ్మశానవాటికల అభివృద్ధితో తరిస్తున్నారు. ప్రతి మనిషి జీవన పోరాటంలో కాలంతో పరుగులు పెడుతూ మరణానంతరం తుది మజిలీ స్థలం ప్రశాంతత కలిగించేదిగా ఉండాలని రేపల్లెకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం భావించారు. అనుకున్నదే తడవుగా దాతల సహకారంతో శ్మశానవాటికలను అభివృద్ధి చేసేందుకు నిర్ణయించుకున్నారు. 35 ఏళ్ల ఉపాధ్యాయ వృత్తిలో ఎందరో విద్యార్థులను భారత పౌరులుగా తీర్చిదిద్దారు. విరమణ అనంతరం సమాజసేవపై దృష్టి సారించి ప్రజలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలన్న లక్ష్య సాధనలో భాగంగా సంచార వైద్యశాల ద్వారా సేవలు అందించారు. పట్టణంలోని ఇసుకపల్లి బేతపూడిరోడ్డులో హిందూ శ్మశానవాటిక పిచ్చిమొక్కలతో అధ్వానంగా మారింది. దహన సంస్కారాలకు వీలులేకుండా ఉంది. దీంతో ఎలాగైనా శ్మశానవాటికను మహాప్రస్థానంగా చేయాలనే ఉద్దేశంతో అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. ఒక్కొక్క శ్మశానవాటికలో 5.50 ఎకరాలు రెండు కలిపితే 11 ఎకరాల స్థలంగా శ్మశానవాటికగా గుర్తించారు. దాతల సహకారంతో రూ.2 కోట్లతో రెండు శ్మశాన వాటికలను సుందర ఉదాన్యవనాలుగా తీర్చిదిద్దారు. దీనికి మహా ప్రస్థానంగా నామకరణం చేశారు. ప్రస్తుతం మహా ప్రస్థానంలో పనులు పూర్తికాగా వాటిల్లో స్వర్గధామం చేసేందుకు రెండు స్వర్గారోహణలు, భవనం, కాంక్రీట్ రోడ్లు, అపరకర్మశాల, స్నానపు గదులు, ప్రహరీ, పచ్చని ఉద్యానవనం, ఓ మార్చురీ భవనం, ఆధ్యాత్మికత వెల్లివిరిసేలా భారీ పరమేశ్వరుడి విగ్రహం, కాటికాపరిగా సత్య హరిశ్చంద్రుడి విగ్రహాలను ఏర్పాటు చేశారు. ముఖద్వారానికి పరమేశ్వరుడి విగ్రహాలు ఏర్పాటు చేసి శ్మశానవాటికను సుందరంగా తీర్చిదిద్దారు.


మహాప్రస్థానంలో వెల్లివిరుస్తున్న పచ్చదనం



మహాప్రస్తానంలో అన్నిహంగులతో నిర్మించిన అపరకర్మశాల

సేవా కార్యక్రమాల్లో గుర్తింపు..

లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా మూడు పర్యాయాలు చేసి రాష్ట్రంలోనే ఉత్తమ అధ్యక్షుడిగా అవార్డులు, ప్రశంసాపత్రాలను జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం అందుకున్నారు. ఉప్పూడి రోడ్డులో అర్బన్‌హెల్త్ సెంటర్ అధ్యక్షుడిగా పని చేసి గుంటూరు జిల్లాలోని సేవా కార్యక్రమాల్లో మొదటి స్థానంలో నిలిచారు. సేవలకు గుర్తింపుగా అప్పటి కలెక్టర్ అంజనేయులు, మంత్రి కన్నా లక్ష్మీనారాయణల నుంచి అవార్డు అందుకున్నారు. విజయవాడ, కాకినాడ, ఒంగోలులో జరిగిన జాతీయ స్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రథమస్థానంలో నిలిచారు. ఇసుకపల్లిలోని బేతపూడి రహదారిలో ఉన్న శ్మశానవాటిక కూడా అభివృద్ధి చేసేందుకు శ్రీకారం చుట్టి పార్కులను తలపించేలా అన్నిహంగులతో కూడిన మహాప్రస్థానాలను నిర్మించారు. లయన్స్‌క్లబ్‌లో సేవారత్న బిరుదు పొందారు. లయన్స్‌క్లబ్‌లో ఐదురాష్ట్రాల్లో మల్టిబుల్ బెస్టు సెక్రటరీగా ఎన్నికయ్యారు. బాల్‌బ్యాడ్మింటన్‌లో జాతీయస్థాయిలో అవార్డులు పొందారు.

పశుగ్రాసానికి ఇక్కట్లు

ఎకరం ఎండుగడ్డి రూ.13 వేలు

గ్రాసం దొరక్క పశు పోషకులు అవస్థలు

దుగ్గిరాల, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): పశుగ్రాసం కొరత నానాటికి పెరుగుతోంది. పశుపోషకులు నానా అవస్థలు పడుతున్నారు. అకాల వర్షాలు, తుఫాన్ల భయంతో రైతులు యంత్రాలపై ఆధారపడి వరి కోతలు చేసుకున్నారు. దుగ్గిరాల పరిసర గ్రామాల్లో వరికుప్పలు వేసే వారు మచ్చుకైనా కాన రావడంలేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. పరిసరాల్లోని కృష్ణాజిల్లా నుంచి ఎకరం రూ.13 వేల చొప్పున గడ్డి కొనుగోలు చేయాల్సి వస్తోంది. తెనాలి పరిసరాల్లో జంపని, అమృతలూరు, గోవాడ తదితర గ్రామాల్లో వరికోత కోసి కుప్పలు వేస్తున్నప్పటికీ, రెండు మూడునెలల తర్వాత నూర్పిడి అనంతరం గడ్డి విక్రయిస్తున్నారు. ఈలోగా పశుపోషకులు రెట్టింపు ధరకు గడ్డి కొనుగోలు చేయాల్సి వస్తోంది. కాగా యంత్రాలతో కోసిన గడ్డి దిండు రూ.100 వరకూ పలుకుతోంది. గతంలో వరికోసి ఓదెలు వేసి, పూర్తిగా ఆరిన తర్వాత పొలంలోనే పంటను ట్రాక్టర్ల తొక్కించగా వచ్చిన గడ్డిని ఒకచోటకు పోగుచేసిన, అనంతరం మోపులుగా చేసి పశువుల చావిడివద్ద లేదా పొలంలోనే వాములను వేసేవారు. అయితే ప్రస్తుతం ఆ పరిస్థితి మచ్చుకు ఎక్కడా కనిపించడంలేదు. ఒక్కో గేదెకు ఎకరం నుంచి ఒకటిన్నర ఎకరం వరకూ గడ్డి అవసరమవుతుంది. గతంలో కాల్వగట్లపైన పంటలు వేస్తుండటంతో పచ్చిమేత దొరికేది. అయితే ఇప్పుడు అది కూడా లేకుండా పోయింది. ఇటీవలి యంత్రాలతో వరి నూర్పిడి చేస్తుండటంతో పశుగ్రాసం కొరత పశుపోషకులను వేధిస్తోంది. కొందరు బ్యాంకు రుణాలతో గేదెల ఫారాలను నిర్వహించినప్పటికీ పశుగ్రాసం కొరతతో పోషకులు అల్లాడుతున్నారు. కొందరైతే గేదెలను వచ్చిన ధరకు తెగనమ్ముకుని పీకలోతు నష్టాలతో ఫారాలను కూడా ఎత్తివేశారు.

భారంగా గేదెలపోషణ



పశుగ్రాసం కొరతతో గేదెల పోషణ భారంగా మారింది. తక్కువ ధరకు పశుగ్రాసం తోపాటు, పశువుల దాణాను అందించేం దుకు చర్యలు తీసుకోవాలి. పచ్చిగడ్డి కోసం గతంలో పొలాల్లో కొంతభాగం వదిలేసేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇవ్వకుంటే, భవిష్యత్‌లో గేదెల పోషణ కష్టమే.

-ఎద్దు వీరయ్య, దుగ్గిరాల


దుగ్గిరాలలో పశుపోషకుల ఇండ్లకు తరలి వెళుతున్న గడ్డిలోడు ట్రాక్టర్


మంచికలపూడి సమీపంలో వరినుంచి వచ్చిన గడ్డితో చుట్టిన గడ్డిదిండ్లు

రక్షణ గోడకు అనుమతి

- కుడి కరకట్టకు.. రూ.294.20 కోట్లు మంజూరు
- త్వరలో టెండర్ల నిర్వహణకు అధికారులు సిద్ధం

గుంటూరు, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): కృష్ణానది కుడి కరకట్టకు సంబంధించి ప్రకాశం బ్యారేజ్ దిగువున 0.900 కిలోమీటర్ నుంచి 2.610 కిలోమీటర్ వరకు తాడేపల్లి మండల పరిధిలో వరద రక్షణ గోడ నిర్మాణానికి పరిపాలన అనుమతి మంజూరైంది. రూ.294.20 కోట్లకు పరిపాలన అనుమతి మంజూరు చేస్తూ రాష్ట్ర జలవనరుల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరి సాయిప్రసాదు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో త్వరలోనే టెక్నికల్ శాంక్షన్స్ తీసుకుని టెండర్లు పిలిచి ఏజెన్సీని ఖరారు చేస్తారు. అనంతరం వరద రక్షణ గోడ నిర్మాణ పనులను ప్రారంభిస్తారు. ఈ గోడ నిర్మాణం పూర్తి అయితే తాడేపల్లికి రాబోయే రోజుల్లో వరద నీటి ప్రవాహం నుంచి ఎలాంటి ఇబ్బంది ఉండదని అధికారులు చెబుతున్నారు. బ్యారేజ్ దిగువున 900 మీటర్ల వద్ద నుంచి దాదాపుగా కిలోమీటర్‌న్నర దూరం వరకు తగిన వరద కట్ట లేదు. దీంతో ఏటా కృష్ణానది నుంచి వరద సమయంలో నీటిని విడుదల చేయగానే ఆ ప్రదేశం నీట మునిగిపోతున్నది. మహానాడు కాలనీలో దాదాపుగా రెండు వేలకు పైగా ఇళ్లు ఉండగా 10 వేల మంది వరకు జనం నివసిస్తున్నారు. కృష్ణానదికి వరద వస్తుందని తెలియగానే వీరంతా భయంతో ఇళ్లల్లో సామాన్లు వదిలేసి పునరావరాస కేంద్రాలకు వెళ్లి తలదాచుకుంటూ ఉండటం పరిపాటిగా మారింది. వరదలో ఇళ్లల్లో ఉన్నవన్నీ తుడిచి పెట్టుకుపోతుంటాయి. ఇప్పటివరకు విజయవాడ వైపునే రిటైనింగ్ వాల్స్ నిర్మించారు తప్ప గుంటూరు వైపు పాలకులు పట్టించుకోలేదు. నారా లోకేశ్ మంగళగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రి అయ్యాక ప్రధానంగా దీనిపై దృష్టి పెట్టారు. భవిష్యత్తులో వరద ముప్పు లేకుండా చేయాలని రిటైనింగ్ వాల్‌ని ప్రతిపాదించారు. ఇందుకు ఇటీవలే రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీంతో బుధవారం జలవనరుల శాఖ పరిపాలన అనుమతి మంజూరు చేస్తూ ఉత్తర్వులు వెలువరించింది. టెక్నికల్ శాంక్షన్ జారీ చేసే ముందు సెంట్రల్ డిజైన్స్ ఆర్గనేజేషన్ నుంచి అనుమతి పొందిన డ్రాయింగ్స్‌ని తీసుకోవాలని స్పెషల్ సీఎస్ ఆదేశించారు. జీవో 37 ప్రకారం సీనరేజ్ చార్జీలు వర్కు అవుట్ చేయాలన్నారు. విజయవాడ కృష్ణా డెల్టా సిస్టమ్ చీఫ్ ఇంజనీరుకు అన్ని బాధ్యతలు కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేశారు.


తాడేపల్లి మహానాడు ఏరియాలో వరద దృశ్యం (పాతచిత్రం)

మిర్చియార్డు

ఈ-నామ్‌లో కానరాని టిక్కీలు

లాట్ ఐడీల ఆధారంగా వ్యాపారులకు నోటీసులు

4 లక్షల టిక్కీల గల్లంతు



గుంటూరు, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డులో అమల్లో ఉన్న జాతీయ వ్యవసాయ మార్కెట్(ఈనామ్) విధానంలో దాదాపుగా నాలుగు లక్షల మిర్చి టిక్కీలు గల్లంతయ్యాయి. గేట్ వద్ద ఎంట్రీ జరిగిన లాట్ ఐడీలు క్లియర్ కాలేదు. బిడ్డింగ్ వేయడం ఆ తర్వాత వదిలేయడం, అలా వదిలేసిన టిక్కీలకు మరో లాట్ ఐడీ జనరేట్ చేయించుకుని వేరొక వ్యాపారి కొనుగోలు చేయడంతో ఈ పరిస్థితి ఉత్పన్నమైనట్లుగా అధికారులు గుర్తించారు. ప్రస్తుతం యార్డులో ఎలాంటి నిల్వలు లేవు. దాదాపుగా ఏడు, ఎనిమిదేళ్ల క్రితమే ఇది అమల్లోకి వచ్చినా నేటికీ లోపాలు బయట పడుతూనే ఉన్నాయి. ఆన్‌లైన్ విధానం ఏమాత్రం అమలు కావడం లేదు. అన్ని ఆఫ్‌లైన్‌లోనే జరుగుతున్నాయి. ఇందుకు తాజా ఉదాహరణే లాట్ ఐడీల వేల సంఖ్యలో పెండింగ్‌లో ఉండటమే. వ్యాపారులు తొలత బిడ్డింగ్‌లో ప్రదర్శితమైన లాట్‌ని దక్కించుకుంటున్నారు. ఆ తర్వాత తమకు వేరే నాణ్యమైన సరుకు లభ్యమైందని ఆ బిడ్డింగ్‌ని వదిలేస్తున్నారు. ఇలా వదిలేసిన మిర్చి టిక్కీలకు వేరే లాట్ ఐడీలు జనరేట్ చేసి వేరొకరు బిడ్డింగ్‌లో దక్కించుకుంటున్నారు. దీంతో దాదాపుగా 4 లక్షల టిక్కీలు నేటికీ ఈనామ్‌లో బిడ్డింగ్ జరగకుండా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. మిర్చియార్డుకు మార్కెట్ ఫీజు రూపంలో దాదాపుగా రూ.3 కోట్లు పెండింగ్ చూపిస్తున్నది. దీనంతటికి కారణం మిర్చియార్డులో కమీషన్ ఏజంట్ లైసెన్స్ పొందిన వ్యాపారులేనని అధికారులు గుర్తించారు. ఎవరైతే ఈ అసంబద్ధమైన విధానాలను అవలంభించారో వారికి నోటీసులు జారీ చేసే ప్రక్రియని ప్రారంభించారు. నోటీసులకు తగిన వివరణ ఇవ్వకపోతే మీ లైసెన్సులు ఎందుకు రద్దు చేయకూడదో తెలియజేయాలన్నారు. రెండు, రోజులుగా నోటీసులు అందుకుంటున్న వ్యాపారులు వాటిని చూసి భయపడిపోతున్నారు. ఈ నోటీసులపై అసోసియేషన్‌లో చర్చించుకుని ఒక నిర్ణయానికి రావాలని భావిస్తున్నారు.

ఆలయంలో ఆభరణాల చోరీ

అమృతలూరు, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): స్థానిక శ్రీభావన్నారాయణ స్వామి ఆలయంలో చోరీ జరిగినట్లు ఎస్ఐ హర్షవర్ధన్ బుధవారం తెలిపారు. మంగళవారం రాత్రి స్వామి వారి నివేదన సమర్పించిన అనంతరం అర్చకులు ఆలయానికి తాళాలు వేశారు. బుధవారం ఉదయం స్వామి వారికి పూజా కార్యక్రమాలు నిర్వహించే నిమిత్తం అర్చకులు ఆలయానికి వచ్చారు. ఆలయం తలుపుల గడులు కోసి ఉండటంతోపాటు సీసీ కెమెరాల వైరు కత్తిరించి ఉండటం గమనించి వారు ఆలయ ఈవో శివరామకృష్ణకు, పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం ఆలయంలో పరిశీలించగా బావన్నారాయణ, రాజ్యలక్ష్మి అమ్మవార్ల వెండి కిరీటాలు, కర్ణపత్రాలు, వెండి చేతులు, మకరతోరణం, అమ్మవారి బంగారు సూత్రాలతోపాటు స్వామి వారి సమస్త వెండి ఆభరణాలు చోరీకి గురైనట్లు గుర్తించారు. క్లూస్ టీమ్ వేలిముద్రలను సేకరించారు. ఆలయ ఈవో శివరామకృష్ణ, అర్చకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. విషయం తెలుసుకున్న దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ జె. సూర్యప్రకాశరావు ఆలయంను సందర్శించారు. చోరీ వివరాలను తెలుసుకున్నారు.


వేలి ముద్రలు పరిశీలిస్తున్న ఎస్ఐ హర్షవర్ధన్, క్లూస్ టీమ్

అప్పులు చేసి వ్యాపారి అదృశ్యం

దాచేపల్లి, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): డబ్బులు తీసుకున్న వ్యాపారి కన్పించటం లేదన్న సమాచారంతో రుణదాతలు బుధవారం వ్యాపారి షాపు వద్ద గుమ్మికూడారు. వ్యాపారికి అప్పులు ఇచ్చిన రుణదాతల్లో సామాన్య రైతులు అధికంగా ఉన్నారు. గత 30 ఏళ్లుగా వ్యాపారి ఆ రైతులతో లక్షల రూపాయల లావాదేవీలు చేస్తూ నమ్మకంగా ఉన్నారు. గత రెండేళ్ల నుంచి వ్యాపారి రుణదాతలకు డబ్బులు చెల్లించకుండా కాలక్షేపం చేస్తూ వాయిదాలు వేస్తున్నాడు. దాచేపల్లిలో ఉంటున్న వ్యాపారికి చుట్టు పక్కల గ్రామాలైన మాదినపాడు, సారంగపల్లి అగ్రహారం, గోగులపాడు, తక్కెళ్ళపాడు, దాచేపల్లి పట్టణం, నడికుడి గ్రామాలకు చెందిన రైతులు, చిరు వ్యాపారులు, ఉద్యోగస్తులు, తోటి వ్యాపారులు లక్షల్లో అప్పు ఇచ్చారు. వ్యాపారస్తుడు, రుణదాతలకు సుమారుగా రూ.5 కోట్ల నుంచి రూ.6 కోట్ల వరకు రుణాలు చెల్లించాల్సి ఉంటుందని చెప్పుకుంటున్నారు. ఇప్పటికే దాచేపల్లి మండలంలోని ముత్యాలంపాడులో ఓ వ్యాపారస్తుడు తొమ్మిది కోట్ల రూపాయలు, మాదినపాడులో మరో కోటి రూపాయలు, దాచేపల్లిలో చిట్టీ పాటల నిర్వాహకురాలు రూ.2 కోట్లు, ఎరువుల కొట్టు వ్యాపారి మరో కోటి రూపాయలు రుణాలు తీసుకొని కన్పించకుండా పోయారు. కోట్ల రూపాయల డబ్బులు తీసుకొని కన్పించకుండా పోతుండటంతో సామాన్య ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

వరికపూడిశెల నిర్మాణాన్ని మరిచిన ప్రభుత్వం

- సీపీఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి మధు


సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి మధు

వినుకొండటౌన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లా అభివృద్ధికి ప్రామాణికంగా నిలిచే వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని మాజీ రాజ్యసభ సభ్యుడు, సీపీఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి మధు తెలిపారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో బుధవారం ఏర్పాటైన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు వరికపూడిశెల అభివృద్ధిపై ఉపన్యాసాలు ఇచ్చిన నాయకులు అధికారంలోకి వచ్చిన తర్వాత దాని ఊసే ఎత్తకపోవడం శోచనీయమని అన్నారు. వరికపూడిశల ప్రాజెక్టు నిర్మాణం చేపడితే లక్షా 20 వేల ఎకరాలకు సాగు నీరు, ప్రజలకు తాగునీరు అందుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరికపూడిశల ప్రాజెక్టు నిర్మాణంపై చొరవ తీసుకోవాలని సూచించారు. ఎన్నికల హామీల్లో భాగంగా వ్యవసాయం కోసం పెట్టుబడిగా రైతులకు రూ. 20 వేలు ఇస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. జగన్ అదానితో చేసుకున్న 25 సంవత్సరాల సతీ విద్యుత్ ఒప్పందాన్ని చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలో 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం రూ.1740కు మద్దతు ధరతో కొనుగోలు చేయాలని, దళారుల నుంచి రైతులను ఆదుకోవాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని విస్మరించి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నాయని, వారి విధానాలు మార్చుకోకపోతే రానున్న రోజుల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా సీఐటీయూ అధ్యక్షుడు హనుమంతరెడ్డి, సీపీఎం వినుకొండ కార్యదర్శి బొంకూరి వెంకటేశ్వర్లు, నాయకులు శివరామకృష్ణయ్య, వెంకటప్పయ్య, పెనుమాళ్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఇసుక రేవుల్లో..

ఉద్యోగాలంటూ వల

ఉమ్మడి గుంటూరు జిల్లావ్యాప్తంగా నిరుద్యోగులకు ఆశ

సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన దళారుల పోస్టులు

పోస్టులు పెట్టిన వారు ఎవరని ఆరా తీస్తున్న అధికార యంత్రాంగం

ఇలాంటి ప్రకటనలు నమ్మి మోసపోవద్దని మైనింగ్ శాఖ డీడీ సూచన

గుంటూరు, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ఇసుక రేవుల్లో ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులకు కొంతమంది దళారులు కొద్ది రోజుల నుంచి ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా వల విసురుతున్నారు. వాట్సాప్, ఇతర సామాజిక మాధ్యమాల ద్వారా సందేశాలు పంపిస్తున్నారు. ప్రభుత్వం/జిల్లా స్థాయి ఇసుక కమిటీ నేరుగా నియామకాలు జరుపుతున్నదని నమ్మిస్తున్నారు. ఒక విధంగా ప్రభుత్వ ఉద్యోగమేనని చెబుతుండటంతో దళారులు అడిగినంత ముట్టజెప్పేందుకు నిరుద్యోగులు సిద్ధపడుతున్నారు. ఈ విషయం ఎట్టకేలకు మైనింగ్ డిపార్టుమెంట్ డైరెక్టర్‌కు చేరడంతో ఆయన వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్ నాగలక్ష్మికి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న పోస్టులను పంపించి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దాంతో కలెక్టర్ తరపున మంగళవారం మైనింగ్ శాఖ డీడీ ధూళిపాళ వెంకటసాయి ఒక ప్రకటన జారీ చేస్తూ ఇలాంటి ప్రకటనలు నమ్మి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. అసత్య ప్రచారాలు ఎవరి ఐడీల నుంచి పోస్టు అయ్యాయనే వివరాలను సేకరిస్తున్నామని, వారిపై కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఇసుక మైనింగ్ ఆపరేషన్స్ జోరుగా కొనసాగుతున్నాయి. ప్రభుత్వం పలుచోట్ల ఇసుక స్టాక్‌యార్డులను ఏర్పాటు చేసి అక్కడి నుంచి ఇసుక సరఫరా చేస్తున్నది. ఇదే అదనుగా ఆయా స్టాక్‌యార్డుల్లో కంప్యూటర్ ఆపరేటర్, ఇసుక లోడింగ్ వాహనాల ఆపరేటర్ వంటి అనేక పోస్టులు ఖాళీగా ఉన్నాయంటూ దళారులు నిరుద్యోగులను వలలో వేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వపరంగా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగమైనా సరే నమ్మకంగా జీతభత్యాలు వస్తాయని భావిస్తూ దళారులు అడుగుతున్న ఒక్కో పోస్టుకు రూ.2 లక్షలు ముట్టజెప్పేందుకు అమాయకులు సిద్ధపడిపోతున్నారు. కాగా ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావడంతో ఇలాంటి పోస్టులు ఎవరు పోస్టింగ్ చేస్తున్నారనే దానిపై ఆరా తీస్తున్నారు. ఇందుకోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని నిందితులను పట్టుకునే ప్రయత్నాలను ప్రారంభించారు. ఇలాంటి పోస్టులు పెట్టేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. నిరుద్యోగులు ఎవరూ మోసపోవద్దని, ఎవరైనా ఉద్యోగాలు ఇప్పిస్తామని వస్తే తమకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రభుత్వం ఏదైనా ఉద్యోగ నియామకాలు చేపడితే నిబంధనల ప్రకారం చేస్తుందని చెప్పారు.





బొడ్డువానిపాలెంలో రహదారి భద్రతపై గ్రామస్థులకు వివరిస్తున్న ఎంవీఐ ప్రసన్నకుమారి, అద్దంకి రూరల్ సీఐ మల్లికార్జునరావు, మేదరమెట్ల ఎస్ఐ మహ్మద్ రఫీ

రహదారి నిబంధనలు పాటించాలి

మేదరమెట్ల, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : రహదారి నిబంధనలను పాటించి ప్రమాదాలబారిన పడకుండా జాగ్రత్త వహించాలని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ప్రసన్నకుమారి తెలిపారు. బొడ్డువానిపాలెంలో బుధవారం పొగాకు రైతులు, కూలీలకు రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసన్న కుమారి మాట్లాడుతూ పచ్చాకు ట్రాక్టర్లపై కూలీలు ప్రయాణించవద్దన్నారు. ట్రాక్టర్లకు పక్కనున్న విడిచి వాటిపై కూర్చుంటే ప్రమాదాలు జరుగుతాయన్నారు. ప్రమాదంలో మీతోపాటు ఎదుటి వాహనాలపై ఉన్నవారు కూడా ఇబ్బంది పడతారన్నారు. ట్రాక్టర్ల డ్రైవర్లు కూలీలను ఎక్కించుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జాతీయ రహదారి, రాష్ట్రీయ రహదారిపై ప్రయాణించేటప్పుడు రెండు వైపులా చూసుకొని వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో రైతులు, కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శనగలో పచ్చపురుగు నివారణకు చర్యలు



శనగ పైరును పరిశీలిస్తున్న ఏవో వెంకటకృష్ణ, సిబ్బంది

అద్దంకిటౌన్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : శనగ పంటలో పచ్చ పురుగు నివారణకు చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. బుధవారం మండలంలోని నాగులపాడు, వేలమూరిపాడు గ్రామాల్లో పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో సాగు చేస్తున్న పంటలను వ్యవసాయ అధికారులు పరిశీలించారు. రబీలో సాగు చేసిన శనగ ప్రస్తుతం పూత, పిందె దశలో ఉన్నందున అందులో కాయ తొలుచు పురుగును గుర్తించామన్నారు. దాని నివారణకు ఇమామెక్టిన్ బెంజో ఏట్ మందు లీటర్ నీటికి 0.5 గ్రాములు కలిపి పిచికారీ చేయాలన్నారు. రైతులు ఈ పంట నమోదు చేసుకోవాలని సూచించారు. త్వరలో రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయబోతున్నట్లు, ఆ గుర్తింపు సంఖ్య ద్వారానే అన్ని పథకాలు వర్తిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో ఏఈవో కోటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు అనూష, రైతులు పాల్గొన్నారు.

వెలగని వీధి లైట్లు

అంధకారంతో మేదరమెట్ల సెంటర్



సెంటర్‌లో ఉన్న పోల్‌కు వెలగని లైట్లు

మేదరమెట్ల, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : మేదరమెట్ల సెంటర్‌లో గత ఆరు నెలలుగా వీధి లైట్లు వెలగడం లేదు. రహదారులు భవనాల శాఖ మేదరమెట్ల సెంటర్‌లో సుమారు కోటి రూపాయలు వెచ్చించి వీధి లైట్లు ఏర్పాటు చేశారు. వాటి నిర్వహణ మేదరమెట్ల పంచాయతీకి అప్పగించారు. ఆరు నెలలుగా మేదరమెట్ల పంచాయతీ అధికారులు వెలగని వీధి దీపాల స్థానంలో కొత్త దీపాలను ఏర్పాటు చేయలేదు. వీధి దీపాలను ఏర్పాటు చేయకుండా అధికారులు పలు సాకులు చెప్తున్నారు. దుకాణాల లైట్లు వెలుతురు, రోడ్డున వెళ్లే వాహనాల కాంతితోనే సాగిపోతోంది. రాత్రి పది గంటల తరువాత మేదరమెట్ల సెంటర్ మొత్తం అంధకారంగా మారుతుంది. రాత్రి పూట ఒంగోలు, విజయవాడ నుంచి వచ్చే ప్రయాణికులు వీధీ దీపాలు లేకపోవడంతో తీవ్ర అవస్థలు పడుతున్నారు. దొంగతనాలకు కూడా అవకాశం పెరిగింది. 6 నెలలుగా వీధీ దీపాలు వేయకపోవడం పట్ల మేదరమెట్ల, చుట్టు పక్కల గ్రామాల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఆర్టీసీకి పండుగే..!

- సంక్రాంతికి 721 ప్రత్యేక బస్ సర్వీసులు
- ప్రకాశం రీజియన్‌కు రూ.1.69కోట్ల ఆదాయం
- అత్యధికంగా కనిగిరి డిపో నుంచే రాకపోకలు

ఒంగోలు, కార్పొరేషన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది సంక్రాంతి పండుగ ప్రజలకే కాదు.. ఆర్టీసీకి పెద్ద పండుగే అయ్యింది. గత ఐదేళ్లలో సరైన వనరులు లేక, కాలం చెల్లిన బస్సులతో ఎలాగోలా నెట్టుకురాగా, ఆదాయం కూడా అంతంతమాత్రంగానే ఉంది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ బస్సులను తొలగించడంతోపాటు అవసరమైన డిపోలకు కొత్త బస్సులను ఏర్పాటుచేసింది. దాంతో పెద్ద పండుగకు నగరాల నుంచి వచ్చే వారంతా ఆర్టీసీ వైపే మొగ్గుచూపారు. అటు ప్రైవేటు ట్రావెల్స్‌లో చార్జీల మోతతో భయపడిన ప్రయాణికులు సాధారణ చార్జీలతోనే ఆర్టీసీలో ప్రయాణించారు. ఈ సంక్రాంతికి జనవరి 10 నుంచి 20వ తేదీ వరకు జిల్లాలోని ఐదు డిపోల నుంచి 721 ప్రత్యేక బస్సులను నడపగా, రూ.1.69కోట్ల ఆదాయం వచ్చింది. దీంతో జిల్లాలోని ఆర్టీసీ అధికారులు, సిబ్బంది, కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఒంగోలుతోపాటు గిద్దలూరు, కనిగిరి, మార్కాపురం, పొదిలి డిపోల నుంచి ప్రత్యేక బస్సులు నడపగా, అత్యధికంగా కనిగిరి డిపో నుంచే తిరిగాయి. ఆ వచ్చిన ఆదాయంలో అత్యధికంగా కనిగిరి డిపో నుంచే రావడం విశేషం. మొత్తంగా ఆర్థిక ఇబ్బందులతో అవస్థలు పడుతున్నా ఆర్టీసీకి ఈ సంక్రాంతి ఆదాయ వనరులు పెంచింది.

60 వేల మంది ప్రయాణికులు

ఈ ఏడాది సంక్రాంతికి సుమారుగా 60వేల మంది జిల్లాలోని తమ సొంతూర్లకు వచ్చి తిరిగి వెళ్లారు. జిల్లాకేంద్రమైన ఒంగోలు నుంచి 168 స్పెషల్ బస్సులు ఏర్పాటు చేయగా, 9,756 మంది ప్రయాణించారు. కనిగిరి డిపో నుంచి 253 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయగా, 27,737 మంది ప్రయాణించారు. అలాగే మార్కాపురం డిపో నుంచి 122 బస్సులలో 9,013 మంది, పొదిలి నుంచి 108 బస్సులలో 9,692 మంది, గిద్దలూరు నుంచి 70 బస్సులలో 2,908మంది రాకపోకలు సాగించారు. కనిగిరి, ఒంగోలు, మార్కాపురం డిపోల నుంచి అధికంగా ఆదాయం వచ్చినట్లు అధికారులు వెల్లడిస్తున్నారు. ఈ ఏడాది 2025లో సంక్రాంతికి సందర్భంగా మొత్తం 721 ప్రత్యేక బస్సులు 4,68,534 కి.మీ రాకపోకలు సాగించగా, రూ.1,69,30,555 ఆదాయం వచ్చినట్లు ఆర్టీసీ అధికారులు వెల్లడించారు. గతేడాది 2024లో సంక్రాంతికి 504 బస్సులు 3,40,601 కి.మీ నడపగా, రూ.1,23,97,820 ఆదాయం వచ్చిందని తెలిపారు.

వెలిగొండ కదలింది!

- మంత్రుల పర్యటన తర్వాత కీలక పనులపై దృష్టి
- సీఎం ఆదేశాలతో పునఃప్రారంభం
- రెండవ టన్నెల్‌లో గ్యాంట్రీ విధానంలో లైనింగ్ పనులు
- ఫీడర్ కాలువలో 16 కి.మీ లైనింగ్‌కు రూ.206 కోట్ల ప్రతిపాదనలు
- మరో ఆరు కిలోమీటర్ల మట్టికట్ట పటిష్టతపై సర్వే
- కంభం ఎస్‌డీసీ పరిధిలో పునరావాస చర్యలకు రూ.80కోట్లు
- వచ్చే ఏడాది జూన్ నాటికి పనులు పూర్తి లక్ష్యం
- త్వరితగతిన పూర్తిచేయాలని కోరుతున్న ప్రజలు
- బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయింపుతోనే మరింత ఫలితం



ఫీడర్ కాలువలపై సర్వే కోసం తవ్వకాలు

వెలిగొండ ప్రాజెక్టు వ్యవహారంలో కదలిక వచ్చింది. కీలకమైన పనులు ప్రారంభమయ్యాయి. గత వైసీపీ ప్రభుత్వం ప్రాజెక్టును నిర్లక్ష్యం చేశారు. ఎక్కడి పనులు అక్కడ ఉండగానే ఎన్నికల్లో లబ్ధి కోసం టన్నెల్‌ను జాతికి అంకితం చేస్తున్నామంటూ జగన్మోహన్‌రెడ్డి హడావుడిగా ప్రాజెక్టును ప్రారంభించారు. అయితే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక సాగు నీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టిసారించింది. అయితే అప్పుడు పూర్తిచేస్తాం, ఇప్పుడు పూర్తిచేస్తాం అని ఆర్భాటపు ప్రకటనలు చేయడం లేదు. క్షేత్రస్థాయిలో పరిస్థితులు పరిశీలించి ఉన్నతస్థాయి సమీక్షలు నిర్వహించి పెండింగ్ పనులను నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తిచేసేలా చర్యలు చేపడుతోంది. అందులోభాగంగానే ప్రభుత్వం వెలిగొండపై దృష్టిసారించింది.

ఒంగోలు, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): జిల్లాకు అత్యంత కీలకమైన వెలిగొండ ప్రాజెక్టు పనులలో కదలిక వచ్చింది. ప్రభుత్వం ప్రాజెక్టుపై దృష్టి పెట్టింది. అధికారంలోకి వచ్చిన తొలినెలలోనూ ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబునాయుడు ఉన్నతస్థాయి సమీక్ష జరిగినప్పుడు వెలిగొండపై సమగ్ర నివేదికతోపాటు పనుల పూర్తికి నిర్దిష్ట ప్రతిపాదనలు చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఆపై ఇరిగేషన్ మంత్రి రామానాయుడు ప్రాజెక్టును సందర్శించారు. మంత్రులు స్వామి, గొట్టిపాటి రవికుమార్‌తోపాటు జిల్లాకు చెందిన కీలక ప్రజాప్రతినిధులతో కలిసి టన్నెల్ తవ్వకాలు, ఫీడర్ కాలువలు, పునరావాస కాలనీలను చూశారు. అధికారులతో సమీక్ష చేశారు. 4.47 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు, 15లక్షల మందికి తాగునీరు అందించేందుకు చేపట్టిన వెలిగొండ ప్రాజెక్టు పనులను రెండు దశల్లో పూర్తికి ఏడు ప్యాకేజీలతో చేపట్టారని, రూ.8,043కోట్లు మంజూరు కాగా రూ.6,059 కోట్లు ఖర్చుచేసినట్లు తెలిపారు. అందులో పనుల కోసం రూ.4,987 కోట్లు, భూసేకరణ, నిర్వాసితుల పునరావాసం ఇతరత్రా మరో రూ.1,100 కోట్లు ఖర్చుచేశారన్నారు. ఆ మేరకు మంత్రికి నివేదించిన అధికారులు మొత్తం ప్రాజెక్టు పూర్తికి మరో రూ.1,700 కోట్లు అవసరమవుతాయని తద్వారా ప్రాజెక్టు వ్యయం రూ.9,741 కోట్లకు చేరుతుందని వివరించారు.

లోపభూయిష్టంగా పనులు

కీలకమైన ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తయినప్పటికి దాదాపు 15ఏళ్ల క్రితం చేయడం వల్ల 22.9 కిలోమీటర్ల ఫీడర్ కాలువల కట్టలు అనేకచోట్ల దెబ్బతినడం, భారీ రంధ్రాలు పడి వర్షపునీరు వాటి ద్వారా బయటకు రావడం, కొన్నిచోట్ల పూడిపోవడం, చిట్టడవిని తలపించేలా ఉండటాన్ని మంత్రులు గుర్తించారు. అలాగే టన్నెళ్ల పనులు కూడా లోపభూయిష్టంగా దర్శనమిచ్చాయి ఒక్కొక్కటి 18.80 కి.మీ ఉండే ఏడు మీటర్లు ఒకటి, 9.20 మీటర్లు మరొకటి రెండు టన్నుళ్లు ఉన్నాయి. తొలి టన్నెల్ తవ్వకం గత టీడీపీ ప్రభుత్వంలోనే పూర్తికాగా రెండవ దానిని కూడా రెండొంతులు తవ్వారు. తవ్వకం, లైనింగ్ ఒకేసారి టన్నెల్ బోర్ మిషన్ ద్వారా చేయాల్సి ఉండగా వైసీపీ హయాంలో మాన్యువల్‌గా చేశారు. లైనింగ్ లేకుండా చేయడమే కాక తొలి టన్నెల్‌కు రెండవ టన్నెల్‌కు మూడుచోట్ల భారీ రంధ్రాలు పెట్టారు. తవ్విన మట్టిని కూడా బయటకు కాకుండా కృష్ణానది వైపు హెడ్ రెగ్యులేటరీ సమీపంలో పోశారు. ఇలా అనేక అవకతవకలు, భవిష్యత్‌లో సమస్యలు తెచ్చే అవకాశం ఉన్న అంశాలను నాటి పరిశీలనలో మంత్రులు గుర్తించారు.

కీలక పనులపై దృష్టి

తదనంతరం నవంబరు రెండవవారంలో ఇలాంటి కీలక ప్రాజెక్టులపై సీఎం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించిన సందర్భంగా అన్ని అంశాలు చర్చకు వచ్చాయి. వాటిపై స్పందించిన చంద్రబాబునాయుడు పనులు పూర్తికాకుండా నీరు ఇవ్వడం సరైంది కాదని గుర్తించి 2026 జూన్‌కు మొత్తం పనులు పూర్తి లక్ష్యం పెట్టుకొని నిర్దిష్ట ప్రణాళికతో వాటిని పూర్తి చేయాలని ఆదేశించారు. పనులు నిర్వహించే మెగా కంపెనీ ప్రతినిధులతోనూ స్వయంగా మాట్లాడి తగు సూచనలు చేశారు. దాంతో వెలిగొండపై కదలిక వచ్చింది. కీలక పెండింగ్ పనులపై దృష్టిసారించారు. ప్రధానంగా రెండవ టన్నెల్‌లో లైనింగ్ పనులు డిసెంబరులో పునఃప్రారంభించారు. టీబీఎం లేకపోవడంతో గ్యాంట్రీ విధానంలో (కూలీలతో) లైనింగ్ చేస్తున్నారు. రెండు విభాగాలుగా ఈ పనులు చేపట్టగా ఒక్కొక్క దానిలో 50 నుంచి 60 మంది కూలీలు పనులు చేస్తున్నారు. నెలకు ఒక్కొక్క బృందం సగటున 150 మీటర్ల లైనింగ్ చేసేలా ప్లాన్ చేశారు. ప్రస్తుతం రెండు విభాగాలుగా జరుగుతుండగా ఏప్రిల్ నుంచి మరో గ్యాంట్రీని కూడా ఏర్పాటు చేసి మూడింటి ద్వారా నెలకు 450మీటర్లు పనిచేసేలా చర్యలు తీసుకుంటున్నారు.

రూ.206కోట్లతో లైనింగ్

కీలకమైన ఫీడర్ కాలువలపైనా అధికారులు దృష్టి సారించారు. టన్నెల్ నీరు బయటకు వచ్చే దోర్నాల మండలం కొత్తూరు నుంచి నల్లమల రిజర్వాయర్ వరకు కొండల అంచున దాదాపు 22కిలోమీటర్లు ఈ కాలువ ఉంది. అందులో 16 కి.మీ దూరం కొండల అంచున మట్టి తొలిచి కాలువలు చేయగా ఆరు కి.మీ మేర మట్టికట్టలు వేసి చేశారు. పదిహేనేళ్ల క్రితం చేసిన పనికావడంతో ప్రస్తుతం ఫీడర్ కాలువ అధ్వానంగా ఉంది. తిరిగి దానిని సక్రమంగా చేయడానికి కొండల అంచు తవ్వి కాలువగా వేసిన 16కి.మీ మేర లైనింగ్ అవసరంగా ఉన్నతస్థాయి నిపుణులు సూచించారు. దీంతో ఆ మేరకు సర్వే చేసి రూ.206 కోట్లతో లైనింగ్‌కు ప్రాజెక్టు అధికారులు అంచనా వేయగా ఉన్నత స్థాయిలోని సెంట్రల్ డిజైన్స్ సంస్థ ఆమోదం తెలిపింది. త్వరలో ఆ పనులు ప్రారంభించాల్సి ఉంది.

మూడు బృందాలతో సర్వే

మరోవైపు మట్టికట్టలు పోసి కాలువగా చేసిన 6 కి.మీ దూరంపై ఎలా చేయాలన్న దానిపై సర్వే జరుగుతోంది. గతనెలలో విజయవాడలోని ఇంజనీరింగ్ కళాశాల, అలాగే అగ్రికల్చర్ ల్యాబ్‌కు చెందిన బృందాలు విడివిడిగా వచ్చి సర్వే చేసి వెళ్లాయి. ప్రస్తుతం వారంరోజులుగా హైదరాబాద్‌కు చెందిన మరో ఇంజనీరింగ్ కన్సల్టెన్సీ బృందం మట్టి నమూనాలు తీస్తోంది. వాటిని ల్యాబ్‌లలో పరిశీలన చేస్తారు. మూడింటి రిపోర్టుల ఆధారంగా ఆ కాలువలు తదుపరి పనులపై ఒక నిర్ణయం తీసుకోనున్నారు. వచ్చేనెల తొలివారం నాటికి దీనిపై స్పష్టత రానుంది. ఇక అత్యంత ప్రధానమైన నిర్వాసితుల పునరావాసం, పరిహారం చెల్లింపు, కాలనీల్లో సౌకర్యాలు తదితర అంశాలపైనా ప్రభుత్వ స్థాయిలో కదలిక కనిపిస్తోంది. ముంపు గ్రామాల్లోని సుమారు ఏడున్నర వేల నిర్వాసిత కుటుంబాలకు పరిహారం చెల్లింపునకు రూ.800కోట్లు, కాలనీ ఏర్పాటు సౌకర్యాలు, భూసేకరణకు మరో రూ.500 కోట్లు కలిపి రూ.1,300 కోట్లుకు 2021 ఫిబ్రవరిలో జీవో ఇచ్చిన వైసీపీ ప్రభుత్వం ఒక్క రూపాయి ఇవ్వకపోవడంతో ఆ ప్రక్రియ అంతా నిలిచిపోయింది. దీంతో కూటమి ప్రభుత్వం ఆ విషయంపై ప్రత్యేక దృష్టిసారించింది.

దశలవారీ పునరావాసం

ప్రాజెక్టుల పనులు ముందుకు సాగుతున్న కొద్దీ దశలవారీ పునరావాస వ్యవహారాన్ని చూడాలని నిర్ణయించింది. తొలిగా కంభం ఎస్‌డీసీ పరిధిలో సుమారు రూ.80 కోట్లును ఇప్పుడు ఇవ్వాలని నిర్ణయించారు. వచ్చే బడ్జెట్‌లో ప్రాజెక్టుకు ప్రాధాన్యత ఇస్తారని అటు ప్రజాప్రతినిధులు, ఇటు అధికారులు చెప్తున్నారు. అయితే ఇంకా భారీ వ్యయం చేయాల్సి ఉండగా పునరావాస ప్రక్రియను వేగవంతం చేయాల్సిన అవసరం దృష్ట్యా ప్రభుత్వం మాటలు కాకుండా ఆచరణలో అధిక నిధులు కల్పించి సత్వరం ప్రాజెక్టును పూర్తి చేయాలన్న డిమాండ్ ప్రజల్లో అధికంగా ఉంది. ఈక్రమంలో పలు పార్టీలు, రైతుసంఘాలు కూడా ప్రభుత్వంపై వత్తిడికి సిద్ధమవుతున్నాయి. ఇదే అంశంపై గురువారం కనిగిరిలో సీపీఎం ఆధ్వర్యంలో సదస్సు ఏర్పాటుచేయగా పార్టీ అగ్రనేత బీవీ రాఘవులు హాజరవుతున్నారు.

ఏలూరి జన్మదినోత్సవానికి ఏర్పాట్లు

- ముస్తాబవుతున్న క్యాంపు కార్యాలయం
- 26న వైద్య శిబిరాలు
- పరిశీలించిన నాయకులు, కార్యాలయ ప్రతినిధులు



ఏలూరి క్యాంపు కార్యాలయంలో ఏర్పాట్లపై సూచనలు ఇస్తున్న ప్రతినిధులు

పర్చూరు, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : పర్చూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఈనెల 26న విజనరీ లీడర్ అవార్డు గ్రహీత ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జన్మదినోత్సవానికి భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగు తమ్ముళ్లు, పార్టీ శ్రేణులు వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయం వేదికగా జన్మదిన వేడుకలను పలు సేవా కార్యక్రమాలు, వైద్య శిబిరాల ఏర్పాటుకు కార్యాచరణ రూపొందించారు.

ఉచిత వైద్య శిబిరం

ఎమ్మెల్యే ఏలూరి పుట్టిన రోజు వేడుకల సందర్భంగా గుంటూరు అమరావతి హాస్పటల్ సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రధానంగా కార్డియాలజీ, న్యూరాలజీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, జనరల్ మెడిసన్, యూరాలజీ, నెఫ్రాలజీ, రేడియాలజీతోపాటు, ఎకో, స్కానింగ్ పరీక్షలతోపాటు, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేయనున్నట్లు ఏలూరి క్యాంపు కార్యాలయం ప్రతినిధులు తెలిపారు.

మెగా కంటి వైద్య శిబిరం

నోవా అగ్రిటెక్, శంకర్ కంటి వైద్యశాల సౌజన్యంతో ఏలూరి నాగేశ్వరరావ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ఏర్పాటుకు చర్యలు చేపట్టారు.

దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ

నియోజకవర్గ వ్యాప్తంగా 80 మంది దివ్యాంగులకు ఎలక్ట్రికల్ మూడు చక్రాల ట్రై సైకిళ్లను పంపిణీ చేయనున్నారు. దీంతోపాటు వృద్ధులకు వీల్ చైర్స్, వినికిడి యంత్రాలు, చేతి కర్రలు, మెడ పట్టీలు, నడుము పట్టీలను అందజేయనున్నారు.

మెగా రక్తదాన శిబిరం

ఏలూరి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తెలుగు యువత ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరానికి ఏర్పాటు చేశారు. 26 ఉదయం 8 నుంచి సాయంత్రం వరకు రక్తదాన శిబిరం నిర్వహించేందుకు తెలుగు తమ్ముళ్ల ప్రాంగణాన్ని సిద్ధం చేస్తున్నారు.



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మండల ప్రత్యేకాధికారి అనంతరాజు

అభివృద్ధి పనులపై సమీక్ష

పంగులూరు, జనవరి 2 (ఆంధ్రజ్యోతి) : మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ప్రత్యేకాధికారి అనంతరాజు బుధవారం శాఖాపరంగా సమీక్ష నిర్వహించారు. సామాజిక పింఛన్‌ల పంపిణీ తీరును, ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ ఇంజనీరింగ్ విభాగంలో ఇప్పటి వరకు గ్రామాలలో 5.6. కిలోమీటర్లు సీసీ రోడ్లను నిర్మించామని, 1.678 మీటర్లలో సైడ్ నిర్మాణాలు చేపట్టామని పీఆర్ ఏఈ హనుమంతరావు తెలిపారు. మండలంలో పెండిగ్‌లో ఉన్న హౌస్‌హోల్డ్ మ్యాప్‌లను త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. గృహ నిర్మాణాల ప్రగతిపై సమీక్షించి, పెండిగ్ పనులను వేగవంతంగా పూర్తిచేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో స్వరూపారాణి, ఈవోఆర్డీ సుమంత్, ఆర్‌డబ్ల్యూఎస్, హౌసింగ్ ఏఈలు శివయ్య, కిషోర్‌కుమార్, ఇతర శాఖల అధికారులు, కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధ మహిళలే టార్గెట్!

- మత్తుమందు ఇచ్చి దోపిడీలకు పాల్పడుతున్న కిలాడీ లేడీ అరెస్ట్
- నిందితురాలిపై ఏకంగా 11 కేసులు
- రూ.35లక్షల విలువైన బంగారపు సొత్తు స్వాధీనం
- ఎస్పీ దామోదర్ వెల్లడి

ఒంగోలు క్రైం, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : ఒంటరిగా ఉంటున్న వృద్ధ మహిళలే ఆమె టార్గెట్. మాయ మాటలు చెబుతూ శీతలపానియాల్లో మత్తు మందు కలిపి ఇచ్చి తరువాత దోపిడీలకు పాల్పడటం ఆమె నైజం. అయితే ఈ కేసుల్లో కిలాడీ లేడీ ఇచ్చిన మత్తు మందు కారణంగా ఇద్దరు వృద్ధ మహిళలు మృతి చెందారు. మరో రెండు కేసుల్లో బంగారపు దుకాణాల్లో పట్టపగలు చోరీలకు పాల్పడింది. ఒంగోలులో నివాసం ఉంటూ ఏడాది కాలంగా ఎవరి కంటా పడకుండా పట్టపగలు గుట్టుగా దొంగతనాలకు పాల్పడుతోంది. ఈమేరకు దృష్టి సారించిన ఎస్పీ ఏఆర్.దామోదర్ ప్రత్యేక బృందాన్ని నియమించి ఆమె ఆట కట్టించారు. నిందితురాలిపై మొత్తం 11 కేసులు నమోదు చేశారు. 9 కేసులు మత్తు మందు ఇచ్చి చోరీలకు పాల్పడినవి కావడం గమనార్హం. బుధవారం ఒంగోలులోని జిల్లా పోలీసు కార్యాలయంలోని గెలాక్సీ భవన్‌లో ఎస్పీ దామోదర్ వివరాలను వెల్లడించారు.

460 గ్రాముల బంగారం స్వాధీనం

ఒంగోలు రూరల్ మండలం దేవరంపాడుకు చెందిన గంటా ఎలీశమ్మ అలియాస్ గంధం సుజాత ప్రస్తుతం ఒంగోలు నగరం బాలాజీనగర్‌లో నివాసం ఉంటుంది. ఈక్రమంలో ఆమెను బుధవారం ఉదయం స్థానిక బాలాజీనగర్‌లో సింగరాయకొండ సీఐ హజరత్తయ్య నేతృత్వంలో టంగుటూరు పోలీసులు అరెస్టు చేశారు. నిందితురాలి వద్ద నుంచి 460 గ్రాములు బంగారం ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ రూ.35 లక్షలు.

గతంలో జైలుకు వెళ్లి వచ్చి

నిందితురాలు సుజాత 2013లో ఓ దొంగతనం కేసులో విజయవాడలో అరెస్టు అయ్యి జైలుకు వెళ్లింది. అప్పటి నుంచి టీవీ సీరియల్స్‌కు ఆకర్షితురాలై వాటిని చూసి నిద్రమాత్రలు ఇచ్చి దొంగతనం చేయవచ్చని తెలుసుకుంది. దీనికితోడు ఆమెకు ఉండే అనారోగ్య కారణాలకు నిద్రమాత్రలు వాడుకుంటుంది. అవే మాత్రలను వృద్ధురాళ్ల ఇంటికి వెళ్లి మాయమాటలు చెప్పి శీతలపానియాల్లో కలిపి ఇచ్చి, బంగారం అపహరించుకుని వెళుతోంది. ఏడాదిగా టంగుటూరు, కొత్తపట్నం, ఒంగోలు తాలుకా, వన్‌టౌన్, టూటౌన్, నాగులుప్పలపాడు, కందుకూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో 9 కేసుల్లో మత్తు ఇచ్చి దొంగతనాలు, రెండు బంగారపు షాపుల్లో చోరీలకు పాల్పడింది.

ఇద్దరు వృద్ధ మహిళల మృతి

మాయలేడీ మత్తు మందు ఇచ్చి దోపిడీలకు పాల్పడిన ఘటనలలో ఇద్దరు వృద్ధ మహిళలు మృతి చెందారు. త్రోవగుంటలో ఓ వృద్ధురాలు ఒంటరిగా నివాసం ఉంటుండగా ఆమెకు శీతలపానియంలో మత్తు మందు ఇచ్చి నిద్రలోకి జారుకున్న తరువాత బంగారపు ఆభరణాలు చోరీ చేసింది. అనంతరం ఆ వృద్ధురాలు మృతి చెందింది. ఒంగోలులోని అంబేడ్కర్‌భవన్ సమీపంలో ఒంటరిగా ఉంటున్న వృద్ధురాలికి మామిడికాయలో మత్తు వేసి తినిపించి ఆమె వద్ద ఉన్న బంగారపు నగలు అపహరించుకెళ్లింది. ఆ వృద్ధురాలు రెండు రోజుల అనంతరం మృతి చెందింది. ఆమె మృతికి కారణం మత్తుమాత్రలు అని డాక్టర్లు నివేదిక ఇచ్చారు.

హాస్టళ్ల నిర్వహణలో నిర్లక్ష్యాన్ని సహించం

- బాధ్యులపై కఠిన చర్యలు తప్పవు
- జిల్లాలో రూ.143కోట్లతో వసతిగృహాలకు మరమ్మతులు
- తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలి
- అధికారులకు మంత్రి స్వామి ఆదేశం

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): పేద పిల్లలు చదువుకుంటున్న సంక్షేమ హాస్టళ్ల నిర్వహణ, పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డీఎస్‌బీవీ స్వామి హెచ్చరించారు. కలెక్టరేట్‌లోని సమావేశపు హాలులో బుధవారం సంక్షేమ, వైద్య, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. వసతిగృహాల నిర్వహణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూలేని విధంగా రూ.143కోట్లతో హాస్టల్ భవనాలకు మరమ్మతుల పనులు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. ఆ నిధులతో వెంటనే పనులు పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పదవతరగతి పరీక్షా ఫలితాల్లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వచ్చిన ఫలితాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఖాళీలు ఉన్న హాస్టల్స్‌లో సామాజికవర్గంతో సంబంధం లేకుండా అడ్మిషన్లు మంజూరుచేయాలన్నారు. దివ్యాంగ విద్యార్థులు పెన్షన్ల కోసం ప్రతినెల వారి స్వగ్రామాలకు వెళ్లకుండా ఆన్‌లైన్‌లోనే డబ్బులు వేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ వైద్యశాలల్లో మెరుగైన సేవలు అందించాలని వైద్య శాఖ అధికారులకు సూచించారు. మాతా శిశు మరణాలు తగ్గించడంతోపాటు ప్రభుత్వ వైద్యశాలల్లో ప్రసవాలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గుండెపోటు సంభవించినప్పుడు తక్షణమే ప్రమాదాన్ని నివారించేందుకు ఇంజెక్షన్ వేసి స్టెమీ ప్రాసెస్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సాగర్ జలాలు మరోసారి విడుదల చేయనున్నారని, వాటితో చెరువులను పూర్తిస్థాయిలో నింపే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి స్వామి ఆదేశించారు.

భవన నిర్మాణాలకు ఎంపీ ల్యాడ్స్ నిధులు

వివిధ భవన నిర్మాణాలకు అవసరమైన నిధులను తన ఎంపీ ల్యాడ్స్ నుంచి కేటాయిస్తానని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి తెలిపారు. అందుకు అవసరమైన ప్రతిపాదనలను రూపొందించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పలు అంశాలను మాగుంట ప్రస్తావించారు.

రిమ్స్‌పై వచ్చేనెలలో సమీక్ష

రిమ్స్ ఆస్పత్రిపై వచ్చేనెల మొదటివారంలో ప్రత్యేక సమీక్ష నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ తెలిపారు. దాతల సహాయంతో ఆస్పత్రిని మరింతగా అభివృద్ధి చేస్తామన్నారు. మోటార్లు పనిచేయకపోవడంతో మద్దిపాడు, ఒంగోలు, కొత్తపట్నం మండలాల్లోని 50 గ్రామాలకు నీటి సరఫరాలో 17 రోజుల పాటు సమస్య వచ్చిందన్నారు. ఒంగోలు నగరపరిధిలో వినియోగించకుండా ఉన్న ఇరిగేషన్ శాఖకు చెందిన 146 ఎకరాలను రెవెన్యూ శాఖకు బదలాయిస్తే పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వవచ్చని తెలిపారు. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రభుత్వ వైద్యశాలల్లో ఓపీలు పడిపోయాయి

మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలలో ఓపీలు భారీగా తగ్గిపోయాయని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలిపారు. గతంలో రోజుకు 800 ఓపీలు ఉండగా ప్రస్తుతం 200కు పడిపోయాయన్నారు. రోగుల పట్ల వైద్యులు శ్రద్ధపెట్టకుండా ప్రైవేటుగా ప్రాక్టీస్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శానిటరి వర్కర్‌ను ఏజెంట్‌గా పెట్టుకొని దివ్యాంగుల పెన్షన్ కోసం నకిలీ సర్టిఫికెట్లను మంజూరుచేస్తున్నారని మండిపడ్డారు. ఇంతవరకు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. తాగునీటి బోర్‌వెల్స్‌ను రిపేరు చేయాలన్నారు. పొదిలి ప్రాంతానికి వారానికి 30గంటల పాటు ఇస్తున్న నీటి సరఫరాను 48 గంటలకు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

గైనకాలజిస్ట్ విధులు నిర్వహించడం లేదు

పామూరు సామాజిక ఆరోగ్య కేంద్రం నుంచి కనిగిరికి డిప్యుటేషన్‌పై వచ్చిన గైనకాలజిస్ట్ విధులు నిర్వర్తించడం లేదని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మండిపడ్డారు. పామూరుకు కూడా తిరిగి రాలేదన్నారు. చెప్పకుండా విధులకు గైర్హాజరైన గైనకాలజిస్ట్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఏరియా ఆస్పత్రికి వైద్యులను నియమించాలి

గిద్దలూరులోని ఏరియా ఆస్పత్రిలో రేడియాలజిస్టు, పీడియాట్రిషియన్, అనస్తీషియా వైద్యులను నియమించాలని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి కోరారు. ఆస్పత్రిలో ఉన్న నియోనాటల్ కేర్ యూనిట్‌ను స్పెషల్ న్యూబోర్న్ కేర్ యూనిట్‌గా అప్‌గ్రేడ్ చేయాలన్నారు. కంభం ఆస్పత్రిలో డాక్టర్ పోస్టులను భర్తీచేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. నియోజకవర్గంలో పలు గ్రామాల్లో 500 అడుగుల కంటే లోతులో ఉన్న బోర్లు మాత్రమే పనిచేస్తున్నాయని, వేసవిని దృష్టిలో పెట్టుకొని అన్నింటికి మరమ్మతులు చేయాలని కోరారు.



తీరంలో సెల్ఫీలు తీసుకుంటున్న మహిళలు

తీరంలో జర జాగ్రత్త

చీరాల, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : సముద్ర తీరానికి వచ్చే పర్యాటకులు జర జాగ్రత్తగా ఉండాలి. లేకుంటే సమస్యలు తప్పవు. తీరంలో పలుచోట్ల తాగి పడేసిన మద్యం సీసాలు, భోజనాలు చేసి పడేసిన ప్లేట్లతో పలుచోట్ల అపరిశుభ్ర వాతావరణం నెలకుంటోంది. కొన్ని చోట్ల విసిరిపడేసిన మద్యం సీసాలు పగిలి కాళ్లకు గుచ్చుకున్న సందర్భాలు కూడా ఉన్నాయని కొందరు చెప్తున్నారు. ఇది లావుంటే తీరంలో పర్యాటకుల భద్రత కోసం ఏర్పాటు చేసిన వాచ్‌టవర్లలో సిబ్బంది కనిపించడం లేదు. వీటిపై ఆయా పరిధుల్లో గ్రామ పంచాయతీల అధికారులు, రిసార్టుల నిర్వాహకులు తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని పర్యాటకులు కోరుతున్నారు.



తీరంలో ఉన్న వాచ్‌టవర్‌లో కనిపించని సిబ్బంది



తీరంలో తాగి పడేసిన మద్యం సీసాలు

మందుబాబులకు అడ్డా

ద్రోణాదుల పశువైద్యశాల

- ప్రాంగణంలో తాగిపడేసిన సీసాలు, గ్లాసులు
- గేట్ లేకపోవడమే కారణం



ప్రహరీ గేట్ లేని ద్రోణాదుల పశువైద్యశాల

మార్టూరు, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ద్రోణాదుల పశువైద్యశాల ప్రాంగణం మందుబాబులకు అడ్డాగా మారించి. పశువైద్యశాల ప్రాంతమంతా మందుబాబులు తాగిపడవేసిన మద్యం సీసాలు, గ్లాసులతో చిందరవందరగా ఉంది. పశు వైద్యశాల లోపలకు ప్రవేశించే ప్రధానగేట్ లేకపోవడంతో కొంతమంది మందుబాబులు మద్యంసీసాలతో వైద్యశాల ప్రాంగణాన్ని అడ్డాగా మార్చుకుంటున్నారు. వారిని నిల దీసే వారే లేరు. పశువైద్యశాల పక్కనే మద్యం దుకాణం ఉండడంతో అక్కడ మద్యం కొనుగోలు చేసిన వ్యక్తులు రాత్రి సమయంలో పశువైద్యశాలలోకి వస్తున్నారు. పగలు మాత్రమే వైద్య సిబ్బంది ఉండడం రాత్రి సమయంలో ఎవరూ లేకపోవడంతో మద్యపానం సేవించేవారికి వైద్యశాల ప్రాంగణం అంతా అనుకూలంగా ఉంది. వారు తమ కార్యక్రమాన్ని ముగించుకున్న తర్వాత చెత్తా చెదారాన్ని అక్కడే వదిలివేసి వెళుతున్నారు. కనీసం వాటిని శుభ్రం చేసేవారు కూడా లేరు. ఈ విధంగా కాకుండా వైద్యశాల లోపలకు వెళ్లడానికి ఇనుప గేట్ ఉన్నట్లయితే కొంతమేర మందుబాబులను వైద్యశాల ప్రాంగణంలోకి రాకుండా అడ్డుకట్టవేయవచ్చునని పశుపోషకులు అంటున్నారు. ఈ విషయమై కొంతమంది పశు పోషకులు మాట్లాడుతూ పగలు పశువులు ఆస్పత్రికి వస్తాయి, రాత్రి సమయంలో కొంతమంది మందుబాబులు పశువైద్యశాలకు వచ్చి మద్యం సేవిస్తుంటే అదేమిటని అడిగితే పశువుల్లాగా ప్రవర్తిస్తారు దాంతో మేమేం మాట్లాడగలమంటూ అసహనం వ్యక్తం చేయడం గమనార్హం.



ఆవరణలో పడిఉన్న మద్యం సీసాలు

26న సృజన సాహిత్య సమావేశం

అద్దంకిటౌన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : 76వ గణంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 26వ తేదీన కమలేశ్వరస్వామి ఆలయంలో సృజన సాహిత్య సమావేశం శతావధాని నారాయణం బాలసుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరుగుతుందని సృజన సభ్యులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో పెద్దన కవితా వైభవం - మనుచరిత్ర అనే అంశంపై ఉపన్యాసం, విశ్రాంత వీరసైనికుకునికి సన్మానం జరుగుతుందని తెలిపారు. అనంతరం దేశభక్తి కవితలతో కూడిన కవి సమ్మేళనం ఉంటుందని వారు తెలిపారు.



దాతలు సమకూర్చిన ఇంగ్లీష్ గ్రామర్ పుస్తకాలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

విద్యార్థులకు గ్రామర్ పుస్తకాల పంపిణీ

పంగులూరు, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నూజెళ్లపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ఆరవ తరగతి విద్యార్థులకు టైమ్స్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ వారు ఇంగ్లీష్ గ్రామర్ పుస్తకాలు బహూకరించారు. తాటి ఇందిర మెమోరియల్ ఎడ్యుకేషన్ సొసైటీ నిర్వాహకులు పూనాటి రవీంద్ర, తాటి సరోజిని విద్యార్థులకు గ్రామర్ పుస్తకాలు సమకూర్చారు. ప్రతి ఏటా తమ పాఠశాల బాలబాలికలకు గ్రామర్ పుస్తకాలు సమకూరుస్తున్న ట్రస్ట్ ప్రతినిధులకు పాఠశాల హెచ్.యం. వీరాంజనేయులు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ట్రస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

అధిక దిగుబడులు వచ్చేలా సాగు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న డీపీఎం రవీంద్ర

బల్లికురవ, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : రైతులంతా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించేలా వ్యవసాయం చేయాలని సమీకృత వ్యవసాయ డీపీఎం రవీంద్ర అన్నారు. బుధవారం వెలుగు కార్యాలయంలో మండల రైతు ఉత్పత్తిదారుల సంఘాల బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ రైతు ఉత్పత్తిదారుల సంఘాలను బలోపేతం చేసి రైతులకు మెరుగైన వ్యవసాయం చేసేలా అన్ని గ్రామాలలో చర్యలు చేపడతామని తెలిపారు. సమావేశంలో రైతులు, వెలుగు అధికారులు పాల్గొన్నారు.

ముడిరాయి లారీని పట్టుకొన్న అధికారులు

బల్లికురవ, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : పర్మిట్ లేకుండా అక్రమ మార్గంలో తరలి వెళుతున్న గ్రానైట్ ముడిరాయి లారీని బుధవారం మైనింగ్ విజిలెన్స్ ఆర్ఐ రాజు అదుపులోకి తీసుకున్నారు. వేమవరం సమీపంలో పర్మిట్ లేకుండా వెళ్తున్న లారీని తనిఖీ చేసి వెంటనే పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు.

పట్టపగలు చోరీ

- రోడ్డు మార్జిన్‌లో నిలిపి ఉన్న కారు అద్దం పగులగొట్టి నగదు, ల్యాప్‌ట్యాప్ చోరీ
- పరిశీలించిన పోలీసులు, క్లూస్ టీం



అద్దం పగులగొట్టి ఉన్న కారు

మార్టూరు, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : మార్టూరులో బుధవారం పట్టపగలు దొంగలు సినీ ఫక్కీలో చోరీకి పాల్పడ్డారు. నిలిపి ఉన్న కారు అద్దం పగులగొట్టి అందులో ఉన్న రూ.1.20లక్షల నగదు, ల్యాప్‌టాప్, పలు పత్రాలను చోరీ చేశారు. బల్లికురవ మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన గ్రానైట్ వ్యాపారి మాలపాటి పోతురాజు బుధవారం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి సమీపంలో ఉన్న సర్వీసు రోడ్డులో కారును నిలిపి ఎదురుగా ఉన్న ప్రైవేట్ వైద్యశాలకి వెళ్లి వచ్చే సరికి కారు ముందు భాగంలో ఉన్న ఎడమ వైపు అద్దాన్ని పగులగొట్టి కింద ఉన్న బ్యాగులో నగదును, ల్యాప్ ట్యాప్‌ను, చెక్కు బుక్‌తోపాటు విలువైన డాక్యుమెంట్లను దొంగిలించారు. పట్ట పగలు ప్రజలు తిరిగే సర్వీసు రోడ్డులో కారు అద్దం పగులగొట్టి దొంగలు చోరీకి పాల్పడ్డారు. వెంటనే వైద్య శాల లోపలి నుంచి వచ్చిన వ్యాపారి పోతురాజు కారు అద్దం పగిలి ఉండటం చూసి వెంటనే లోపల ఉన్న బ్యాగు కోసం చూడగా చోరీ జరిగిందని గ్రహించి వెంటనే పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించారు. వెంటనే ఇన్‌చార్జి సీఐ వెంకట్రావు చోరీ జరిగిన కారును పరిశీలించారు. బాపట్ల నుంచి వచ్చిన క్లూస్ టీం సభ్యులు వేలి ముద్రలను పరిశీలించారు. వ్యాపారి పోతురాజు ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ మహబూబ్‌బాషా కేసు నమోదు చేశారు.

బంగారు ఆభరణాల చోరీ

- రోల్డు గోల్డ్ వస్తువులతో మోసం
- మహిళను పోలీసులకు అప్పగించిన దుకాణ యజమానులు

అద్దంకి, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : బంగారు వస్తువులు కొనుగోలు కోసమని గోల్డ్ షాపులకు వచ్చి రోల్డ్ గోల్డ్ వస్తువులు బాక్స్‌లో పెట్టి, అందులో ఉండే బంగారు వస్తువులను అపహరించే మహిళను గోల్డ్ షాపుల నిర్వాహకులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. పోలీసుల కథనం మేరకు కొరిశపాడుకు చెందిన దుర్గాభవాని మంగళవారం సాయంత్రం అద్దంకి పట్టణంలో రామాటాకీస్ బజారులో హనుమాన్ జ్యువెలరీస్‌కు వెళ్లి ఆరున్నర గ్రాముల కమ్మలు తీసుకొని ఆ బాక్స్‌లో రోల్డ్ గోల్డ్ కమ్మలను పెట్టి వెళ్లిపోయింది. కొద్దిసేపటి తరువాత రోల్డ్ గోల్డ్ కమ్మలను గుర్తించిన షాపు యజమాని ఎం.గోపాలకృష్ణ మహిళ కోసం వెతికారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో మహిళను గుర్తించి పోలీస్‌లకు అప్పగించారు. పోలీస్‌లు విచారించగా గతంలో మరో దుకాణంలో కూడా ఇదే విధంగా చోరీకి పాల్పడినట్లు ఒప్పుకుంది. గతంలో చోరీ చేసిన 12గ్రాముల బంగారం వస్తువులను కొరిశపాడులోని బ్యాంక్ లో పెట్టి డబ్బులు తీసుకుంది. మహిళపై కేసు నమోదు చేసి పెద్దెనిమిదిన్నర గ్రాముల బంగారు వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ సుబ్బరాజు తెలిపారు.

వాహనదారులకు తీరనున్న ఇక్కట్లు

ఎమ్మెల్యే ఆదేశాలతో శరవేగంగా రోడ్డు నిర్మాణ పనులు

అడుసుమల్లి(పర్చూరు), జనవరి 22 : పర్చూరు - గుంటూరు రోడ్డులోని అడుసుమల్లి జడ్పీ హైస్కూల్ సమీపంలోని కల్వర్టుపై రోడ్డు అధ్వానంగా మారింది. ఈ రోడ్డులో రాకపోకల సాగించాలంటే వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడాల్సిన పరిస్థితి నెలకుంది. నిత్యం వందల సంఖ్యలో వాహనాలతో రాకపోకలు సాగించే కల్వర్టుపై వాహన దారులు పడుతున్న అవస్థలపై ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు స్పందించారు. కల్వర్టుపై రోడ్డు నిర్మాణాన్ని ఏర్పాటు చేసే విధంగా అధికారులను ఆదేశించారు. దీంతో రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. దీంతో వాహనదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



అడుసుమల్లి వద్ద కల్వర్టుపై జరుగుతున్న రోడ్డు పనులు



అర్జీదారుల సమస్యలను తెలుసుకుంటున్న టీడీపీ అధికార ప్రతినిధి డాక్టర్ మహేంద్రనాథ్

సొంతింటి కలను సాకారం చేస్తాం

టీడీపీ అధికార ప్రతినిధి డాక్టర్ మహేంద్రనాథ్

వేటపాలెం(చీరాల), జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పరంగా అర్హులందరికీ సొంతింటి కలను సాకారం చేస్తామని టీడీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి డాక్టర్ మహేంద్రనాథ్ చెప్పారు. మండల పరిధిలోని అబ్దుల్ కలామ్ కాలనీ వాసులు పలువురు కొత్తపేటలోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద డాక్టర్ మహేంద్రనాథ్‌ను కలిశారు. తమకు సొంతింటి నిర్మాణాలకు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రాధాన్యతాక్రమంలో సొంతింటి కలను సాకారం చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఎన్నికల సంఘం గుర్తింపుపై హర్షం



సమావేశంలో మాట్లాడుతున్న జనసేన నాయకుడు ఆర్కే నాయుడు

వేటపాలెం(చీరాల), జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : జనసేన పార్టీ కేంద్ర ఎన్నికల సంఘం గుర్తింపు పొందడం హర్షనీయమని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. దేశాయిపేట పంచాయతీ పరిధిలోని జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు జనసేన పార్టీ నాయకులు మాట్లాడారు. పార్టీ అధినేత పవన్ కల్యాణ్ నిబద్ధతకు ఇదొక నిదర్శనమన్నారు. స్వీట్లు పంచారు. అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో పలువురు జనసైనికులు పాల్గొన్నారు.

అద్దంకి సీమ బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గం ప్రమాణం



అద్దంకి సీమ బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ

అద్దంకి, జనవరి 22 ఆంధ్ర జ్యోతి) : అద్దంకి సీమ బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం బుధవారం శింగరకొండ సమీపంలోని 99 అడుగుల ఆంజనేయస్వామి విగ్రహం కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా శ్రీపతి రంగనాథాచార్యులు, గౌరవ అధ్యక్షుడిగా హనుమంతరావు, సహాధ్యక్షుడిగా వామరాజు వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా పంచాగ్నుల సత్యనారాయణ, ఈదర వెంకట శివప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా కారుమంచి వెంకటరమణరావు, కోశాధికారిగా లక్కరాజు విశ్వమోహన్, కోఆర్డినేటర్‌లుగా పుట్టంరాజు సాయి, బాలాజీతో ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం వేదపండితుడు వంగల హరిశంకర అవధాని, స్వర్ణ సుబ్బారావు, అన్నపూర్ణ పాల్గొన్నారు.

బెల్టు షాపుపై పోలీసుల దాడి

ముండ్లమూరు, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని శంకరాపురం గ్రామానికి చెందిన బెల్లంకొండ రవీంద్రబాబు అనే బెల్టు షాపు నిర్వాహకుడి వద్ద బుధవారం ఎస్ఐ వై నాగరాజు తన సిబ్బందితో వెళ్లి దాడి చేయగా 25 మద్యం సీసాలు పట్టుబడ్డాయి. అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, సిబ్బంది పున్నారావు, మరియబాబు పాల్గొన్నారు.

పశు వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి



దూడకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న పశు వైద్యులు

చీరాల, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : పశు వైద్య శిబిరాలను పోషకలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి డాక్టర్ బి. వేణుగోపాల్ అన్నారు. మండల పరిధిలోని కావూరివారిపాలెంలో బుధవారం పశు వైద్య శిబిరం, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పశు వైద్యులు మాట్లాడుతూ పోషకులు పాటించాల్సిన మెళకువలను వివరించారు. పశు పోషకుల సందేశాలను నివృత్తి చేశారు. అనంతరం గేదెలు, దూడలు, గొర్రెలకు అవసరమైన పరీక్షలు చేశారు. తదనంతరం పాడి రైతులకు లివర్ టానిక్, ఖనిజ లవణ మిశ్రమ దాణాలను అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కె.రమేష్‌బాబు, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.చిట్టిబాబు, పశు వైద్యాధికారి డాక్టర్ వై. పావని, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

అద్దంకిటౌన్ : పశువులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆర్థికంగా అభివృద్ధి సాధ్యం అవుతుందని పశు వైద్యశాల ఏడీ డాక్టర్ ఎం.మోహనరావు అన్నారు. బుధవారం మండలంలోని చక్రాయపాలెంలో బొమ్మనంపాడు పశువైద్యశాల ఆధ్వర్యంలో డాక్టర్ అశోక్ ఆధ్వర్యంలో పశు ఆరోగ్యం శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఏడి డాక్టర్ మోహనరావు పరిశీలించారు. పశువులకు గర్భకోశ వ్యాధులు, తిరగ కట్టడం, యదకు రాకపోవడం తదితర సమస్యలతో ఉన్న పశువులను పరీక్షించారు. పశువులు, గొర్రెలకు మందులను అందజేశారు. కార్యక్రమంలో పశు సహాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

పంగులూరు : పశువుల సంరక్షణలో పోషకులు తగిన శ్రద్ధ చూపాలని పశు వైద్యాధికారి డాక్టర్ మురళీకృష్ణ కోరారు. మండలంలోని పంగులూరు, చందలూరు గ్రామాలలో బుధవారం పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. గొర్రెలు, దూడలకు నట్టల నివారణ మందు తాగించడంతో పాటు గేదెలకు సూడి పరీక్షలు నిర్వహించారు. ఎద ఇంజక్షన్లు చేశారు. పశు సంరక్షణలో వైద్యుల సూచనలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ సైదయ్య, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

బల్లికురవ : పశువులకు సీజనల్ వ్యాధులు రాకుండా గ్రామాలలోనే అందుబాటులో పశు వైద్యం అందించేలా ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తున్నామని పశు వైద్యాధికారులు మహేశ్వరరావు, పావనీకుమారి తెలిపారు. బుధవారం మండలంలోని కొప్పెరపాడు, ఎస్ఎల్ గుడిపాడు గ్రామాలలో అరోగ్య శిబిరాలను నిర్వహించారు. ఈసందర్భంగా రెండు గ్రామాలలోని 65 దూడలకు, 51 గేదెలకు, 180 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులను అందజేశారు. 26 పశువులకు గర్భ కోశ వ్యాధులకు చికిత్సలు చేశారు. ఈసందర్భంగా వైద్యులు మాట్లాడుతూ గ్రామాలలో జరిగే వైద్య శిబిరాలను పశు పోషకులు సద్వినియెగం చేసుకోవాలన్నారు.



కొప్పెరపాడులో పోషకులకు మందులను అందజేస్తున్న వైద్యాధికారి పావనీకుమారి



బస్టాండ్‌ను పరిశీలిస్తున్న ఈఈ వెంకటేశ్వరరావు

బస్టాండ్ల అభివృద్ధి బాధ్యత డిపో మేనేజర్లదే

- నెల్లూరు ఆర్టీసీ ఈఈ వెంకటేశ్వరరావు

ఇంకొల్లు, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : ఆర్టీసీ బస్టాండ్లలో మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేయాల్సిన బాధ్యత డిపో మేనేజర్లదేనని నెల్లూరు ఆర్టీసీ ఈఈ వెంకటేశ్వరరావు అన్నారు. ఆయన బుధవారం ఇంకొల్లు బస్టాండ్‌ను పరిశీలించారు. ఇంకొల్లు బస్టాండ్ ఆవరణలో జరుగుతున్న మరుగుదొడ్ల అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. పెండింగ్ ఉన్న ప్యాచ్‌వర్కులను వెంటనే చేయాలన్నారు. నూతన బస్టాండు ఎదురుగా సీసీ రోడ్డు నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట ఒంగోలు డీఈ వెంకటేశ్వర్లు, ఎలక్ట్రికల్ డీఈ శ్రీనివాసరావు,కాంట్రాక్టరు నరసయ్య, మండల ప్రయాణికుల సంఘం అధ్యక్షులు మోహనకృష్ణ, కంట్రోలర్‌బాబు ఉన్నారు.

మత్స్యకార సంక్షేమ సమితి మండల కమిటీ ఎంపిక

వేటపాలెం(చీరాల), జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : మత్స్యకార సంక్షేమ సమితి మండల కమిటీను బుధవారం ఎంపిక చేశారు. సమితి జిల్లా అధ్యక్షుడు కె.అంజయ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా వారు మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి, అభ్యున్నతికి తమ వంతు కృషి చేస్తామని చెప్పారు.

హమ్మయ్య డబ్బా ఊడింది

శునకానికి నరకయాతన నుంచి విముక్తి



భవానీసెంటర్‌లో కుక్క మూతికి ఉన్న డబ్బాను తొలగిస్తున్న జంతు ప్రేమికుడు సుబ్బారావు

అద్దంకి, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : ఆకలి తీర్చుకునేందుకు దబ్బాలో ఏదో ఉందని ఆశగా మూతి పెట్టిన శునకం గత వారం రోజులుగా నరకయాతన అనుభవిస్తుంది. పట్టణంలోని భవానీసెంటర్‌లో ఓ కుక్క వారం రోజుల నుంచి మూతికి డబ్బా ఇరుక్కొని ఎలాంటి ఆహారం తినే అవకాశం లేకుండా పోయింది. కడుపు నింపుకునేందుకు చేసిన ప్రయత్నం చివరకు కడుపు మాడ్చుకునే పరిస్థితి ఏర్పడింది. స్థానికులు శునకం పడుతున్న నరకయాతన ను గమనించి జంతు ప్రేమికుడు, హరహర గోకులం నిర్వాహకుడు గోను గుంట సుబ్బారావుకు ఫోన్ చేసి సమాచారం అందించారు. బుధవారం సుబ్బారావు భవానీసెంటర్‌లో శునకం మూతికి ఉన్న డబ్బాను తొలగించారు. దీంతో ఆ నరకయాతన నుంచి కుక్కకు విముక్తి కలిగింది. సుబ్బారావును స్థానికులు అభినందించారు.



డబ్బా తొలగించిన తరువాత స్వేచ్ఛగా ఉన్న కుక్క

పంట నమోదు చేసుకోవాలి

చినగంజాం, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : సాగులో ఉన్న ప్రతి పంటను రైతులు ఈ-క్రాప్‌లో నమోదు చేసుకోవాలని వ్యవసాయాధికారి కె.భాస్కరావు సూచించారు. బుధవారం మండలంలోని చింతపల్లి, కడవకుదురు గ్రామాల్లో శగన పంటను ఏవో పరిశీలించి రైతులకు అవసరమైన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈపంట నమోదైన వారికి మాత్రమే ప్రభుత్వ లబ్ధి చేకూరుతుందన్నారు. శనగలో తుప్పు, కాటుక తెగులు వచ్చే అవకాశం ఉందని, దీని నివారణకు హెక్సాకోనజోల్, టెబుకోజోల్ మందును పిచికారీ చేస్తే ఫలితం ఉంటుందన్నారు. కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది సంధ్య, కిషోర్, రైతులు పాల్గొన్నారు.